సాక్షి 24|7
పశ్చిమగోదావరి
శుక్రవారం 5-1-2018



కోడి పందేలకు హైకోర్టు బ్రేక్

- అధికారుల తీరుపై మండిపాటు
- ఆదేశాలు పాటించక పోతే అధికారులపైనే చర్యలు
- స్పందించిన జిల్లా యంత్రాంగం
- కేసుల నమోదుకు సిద్ధమవుతున్న పోలీసులు



2లో

కోడిపందేలకు మరోసారి హైకోర్టు బ్రేక్ వేసింది. గత ఏడాది తాము ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయని అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రానున్న సంక్రాంతి సందర్భంగా ఎక్కడా కోడి పందేలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అంతేకాక 2016లో తాము ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని 43 మంది తహసీల్దార్లు, 49 మంది ఎస్‌హెచ్‌ఓలపై ఏం చర్యలు తీసుకున్నారో వివరిస్తూ నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించింది.

జనం లేరని

స్కూలు పిల్లలతోనే..

- మొక్కుబడిగా జన్మభూమి సభలు
- జనం నిలదీస్తారని ప్రజాప్రతినిధుల గైర్హాజరు



19వ వార్డు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

పాలకొల్లు సెంట్రల్:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలు జనంలేక వెలవెలపోతున్నాయి. దాంతో చేసేది లేక విద్యార్థులను పిలిచి సభలు మమ అనిపిస్తున్నారు. గురువారం పాలకొల్లు పట్టణంలో 2,5, 19 వార్డుల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక 19వ వార్డులో జన్మభూమి కార్యక్రమంలో జనం లేకపోవడంతో పక్కనే ఉన్న బాలికల పాఠశాల నుంచి 9వ తరగతి విద్యార్థినులను తీసుకువచ్చి కూర్చోబెట్టారు. దీనిపై అధికారులను, అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తే 30 మంది బాలికలకు స్కాలర్ షిప్‌లు ఇస్తున్నామని,

మిగతా 2వ పేజీలో



నృత్యమై..

నిఖిలమై..

హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో శాస్త్రీయ నృత్య గురువులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అబ్బుర పరిచాయి.

వివరాలు 16లో..

- విద్యాసంస్థలకు అధికారుల హుకుం
- ఆదివారం క్లాసులు పెట్టుకోవాలంటూ ఆదేశం
- జనం తరలింపు కోసం బస్సులు స్వాధీనం
- సోమవారం కొవ్వూరులోనూ ఇదే తంతు

చినబాబు వస్తున్నారు..

సెలవిచ్చేయండి

సాక్షి ప్రతినిధి, ఏలూరు :

చినబాబు వస్తున్నారని స్కూల్స్, కాలేజీలకు సెలవు ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం పాలకొల్లు, నర్సాపురం నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. చినబాబు

మిగతా 2వ పేజీలో

జనం లేరని.. స్కూలు పిల్లలతోనే...

మొదటి పేజీ తరువాయి

అందుకే వారిని రప్పించామని తెలిపారు. దీనిపై విద్యార్థులను ప్రశ్నిస్తే ముగ్గురికి స్కాలర్ షిప్‌లు వచ్చాయని చెప్పారు. మీరంతా ఎందుకు వచ్చారని అడిగితే వెళ్లి సభలో కూర్చోమని చెబితే వచ్చామని మాకేమీ తెలియదని విద్యార్థినులు తెలిపారు. ఈ సభల్లో వార్డు కౌన్సిలర్ తప్ప ఎమ్మెల్యే గాని, చైర్మన్ గాని మిగిలిన ప్రజాప్రతినిధులుగాని ఎవ్వరూ కనిపించలేదు. ఈ జన్మభూమి కార్యక్రమాలు మొక్కుబడిగానే సాగుతున్నాయి తప్ప ప్రజా సమస్యల పరిష్కారానికి మాత్రం కాదనేది దీనిని బట్టే తెలుస్తోంది. ఇక్కడ మరో గమ్మత్తైన మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. ఈ సంఘటనలు కూడా గురువారమే వెలుగులోకి వచ్చాయి. మునిసిపల్ అధికారులు జన్మభూమి కార్యక్రమాలు జరిగే సమయాలను తెలుపుతూ



19వ వార్డు సభలో పాల్గొన్న కమిషనర్, వార్డు కౌన్సిలర్ తదితరులు

అందరికీ సర్క్యులర్‌లను అందజేశారు. కాని ఆ సమయాల ప్రకారం కార్యక్రమాలు జరగడం లేదు. వార్డులో జన్మభూమి ఉందని తెలుసుకుని నాయకులను, అధికారులను ప్రశ్నిద్దామని ఆ ప్రాంతం స్థానికులు ఎదురు చూస్తూ కూర్చుంటున్నారు. ఇది గమనించిన జన్మభూమి కమిటీ సభ్యులు వెంటనే ప్రోగ్రామ్‌ను మారుస్తూ వేరే వార్డుల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం 2, 5 వార్డులతో పాటు 23లో సభలు జరగాల్సి ఉండగా అకస్మాత్తుగా 19కి మార్చేశారు. ఇది తెలియక స్థానికులు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎదురుచూస్తు కూర్చుంటున్నారు. మళ్లీ ఎప్పుడు జరుగుతుందో విషయం మాత్రం చెప్పడంలేదు. తమను ఎక్కువగా నిలదీస్తారనే వార్డులకు ప్రజాప్రతినిధులు దూరంగా ఉంటున్నారు. ఈ జన్మభూమి కార్యక్రమాలు ఎంత త్వరగా ముగుస్తాయోనని కింది స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు ఎదురు చూస్తున్నారు. ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అందజేయలేకపోతున్నామనే విషయం టీడీపీ ప్రజాప్రతినిధుల్లో, అధికారుల్లోనూ కనిపిస్తోంది. ప్రజలకు సమాధానం చెప్పలేక మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ఎంత త్వరగా ముగిస్తే అంత మంచిదని ఎదురుచూస్తున్నారు. జన్మభూమి కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఆళ్ల రామమోహనరావు, కౌన్సిలర్ శిఖాకొల్లు పద్మావతి, టీడీపీ నాయకులు శిఖాకొల్లు వెంకన్న, మహ్మద్ జానీ, తమ్మినీడి సత్యనారాయణ పాల్గొన్నారు.

కోడి పందేలకు
హైకోర్టు బ్రేక్

సాక్షి ప్రతినిధి, ఏలూరు:

వెంప గ్రామానికి చెందిన కలిదిండి రామచంద్రరాజు హైకోర్టులో వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు కోడిపందేలపై కన్నెర్ర జేసింది. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంప్రదాయం పేరుతో అధికార పార్టీ ప్రజాప్రతినిధులే ముందుండి ఈ పోటీలను నిర్వహిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. జిల్లాలో ప్రధానంగా వెంప, భీమవరం ఆశ్రమతోట, లోసరి, ఐ.భీమవరం, సీసలి, మహదేవపట్నం, కొప్పాక, జంగారెడ్డిగూడెం, భీమడోలు, గుండుగొలను తదితర ప్రాంతాల్లో పందేలు నిర్వహిస్తున్నారు. భోగిపండుగ నుంచి ముక్కనుమ వరకూ రాత్రి పగలు తేడా లేకుండా ఫ్లడ్‌లైట్ల వెలుగులో పోటీలు నిర్వహిస్తుంటారు. గతేడాది కూడా హైకోర్టు ఆదేశాలు, లోకాయుక్త ఉత్తర్వులు, పోలీసుల ఆంక్షలు... వీటన్నింటిని అధిగమించి ప్రజాప్రతినిధులు స్వయంగా కోడిపందేలు వేశారు. తొలుత కత్తులు కట్టకుండా డిగ్గీ పందేలను ఆడించారు. పండుగ మూడు రోజులు కత్తులు కట్టి పందేలు నిర్వహించారు. సుమారు రూ. 200 కోట్ల వరకూ చేతులు మారాయని అంచనా. అధికారులు మాత్రం జిల్లాలో నిషేధాజ్ఞలు విధించామని, తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని కోర్టుకు నివేదించారు. పందేల సందర్భంగా రూ.9.72 లక్షలను స్వాధీనం చేసుకున్నామని చెప్పడంపై కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. మరోవైపు ఈ ఏడాది కూడా జిల్లావ్యాప్తంగా భోగిపండుగ మొదలు కోడిపందేలు ఆడించేందుకు నిర్వాహకులు బరులు సిద్ధం చేస్తున్నారు. మెట్ట, డెల్టా ప్రాంతాల్లో 50కి పైగా బరులను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈలోగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అధికారుల్లో కలకలం రేపాయి. ఇప్పటికే కోడిపందేలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్, ఎస్పీలు తమ సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు. సుమారు ఐదు వందల మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. బరులు ఏర్పాటు చేసే వారు, కోళ్లకు కత్తులు కట్టేవారు, పందెం కోళ్లు పెంచే వారితో పాటు పందేలను ప్రోత్సహించే వారిని కూడా గుర్తించి వారిపై బైండోవర్లు నమోదు చేస్తున్నారు. గేమింగ్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టువార్డ్స్ యాని మల్స్.. ఈ రెండు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అయితే అధికార పార్టీ నేతలను కాదని కోడి పందేలను ఏ మాత్రం అడ్డుకుంటారో వేచి చూడాల్సిందే.

గూడెం సహాయ కమిషనర్ సస్పెన్షన్

తాడేపల్లిగూడెం: గూడెం పురపాలక సంఘ సహాయ కమిషనర్‌గా పనిచేస్తున్న బి.సంగీతరావును సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.కరికాల వలవన్ గురువారం సాయంత్రం ఆదేశాలు ఇచ్చారు. ఇక్కడకు సహాయ కమిషనర్‌గా రాకముందు సంగీతరావు కృష్ణా జిల్లా పెడనలో కమిషనర్‌గా పనిచేశారు. ఆ సమయంలో అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి మునిసిపాలిటీకి రావాల్సిన రూ.4 కోట్ల ఆదాయానికి గండి కొట్టారని, కొందరు కౌన్సిలర్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ విజిలెన్సు ఏఆర్.అనూరాధకు ఫిర్యాదు చేశారు. దీనిపై విజిలెన్సు అధికారులు 2015లో కేసు నమోదు చేశారు. రియల్టర్ల చేత డెవలప్‌మెంటు చార్జీలు కట్టించకుండా ఉండటం. మునిసిపాలిటీకి దఖలు పర్చాల్సిన పదిశాతం భూమిని వారి దగ్గర నుంచి తీసుకోకుండా వారితో కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని విజిలెన్సు అధికారులు గత ఏడాది సెప్టెంబరు 6న నివేదిక ఇచ్చారు. దీంతో సంగీతరావుతో పాటు మరో ఐదుగురిని సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు ఇచ్చారు.



బి.సంగీతరావు

మంత్రి మాణిక్యాలరావు వ్యాఖ్యలపై దుమారం

గజల్‌ను వెనకేసుకొచ్చి మాట మార్చిన వైనం

సాక్షి ప్రతినిధి, ఏలూరు :

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తన వ్యాఖ్యలతో జనంలో పలచన అవుతున్నారు. ఒక్కరోజు వ్యవధిలోనే రెండు అంశాలపై అయన స్పందించిన తీరు విమర్శలకు దారి తీసింది. లైంగిక వేధింపుల కేసులో అరెస్టు అయిన జిల్లా వాసి గజల్ శ్రీనివాస్‌ను వెనకేసుకువచ్చారు. శ్రీనివాస్ అరెస్టు వెనుక కుట్ర ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. 12 గంటలు కూడా గడవకముందే తూచ్ గజల్ శ్రీనివాస్ మంచోడు కాదని, రెండో కోణం జుగుప్సాకరంగా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా దుర్గగుడి తాంత్రిక పూజల వ్యవహారంపై నివేదిక రాకముందే ఈవోకు క్లీన్‌చిట్ ఇవ్వడాన్ని సొంతపార్టీ నేతలే తప్పు పడుతున్నారు. ఏ విషయాన్ని కూడా పూర్తిగా స్టడీ చేయకుండానే వ్యాఖ్యలు చేయడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు గజల్ శ్రీనివాస్ రాసలీలలు టీవీలలో నిరంతరం వస్తూనే ఉన్నా వాటిని చూడకుండా వెనకేసుకు రావాల్సిన అవసరం ఏంటని వారు వ్యాఖ్యానిస్తున్నారు. గజల్ శ్రీనివాస్ వ్యవహారం, దుర్గగుడి తాంత్రిక పూజల వ్యవహారంలో మంత్రి వ్యవహార శైలితో పార్టీ పరువు పోయిందన్న ఆక్రోశం బీజేపీ నేతల్లో వ్యక్తం అవుతోంది. తాను నిర్వహించే శాఖపై మంత్రికి ఏ మాత్రం పట్టు లేదన్న విషయం దుర్గగుడి వ్యవహారంతో బయటపడింది. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా మంత్రి వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఒకవైపు పూజలు జరిగాయని, బయట వ్యక్తులు వచ్చి పూజలు చేశారని ఏకంగా అధికార పార్టీకి చెందిన పాలకమండలే చెబుతున్నా అసలు ఏం జరగలేదని ఎందుకు మంత్రి చెబుతున్నారన్న దానికి సమాధానం లేదు. మరోవైపు ఈ వివాదం మొత్తానికి కారణం అయిన ఈవోను మంత్రి వెనకేసుకు రావడం వివాదాస్పదంగా మారింది. దుర్గగుడి వ్యవహారంలో ముఖ్యమంత్రితో సమావేశం నుంచి బయటకురాగానే అసలు పూజలు జరగలేదని శుద్ధి మాత్రమే జరిగిందటూ క్లీన్ చిట్ ఇవ్వడం విమర్శలకు దారితీసింది. ముఖ్యమంత్రి ఆదేశాలతోనే ఈ వ్యవహారాన్ని తక్కువ చేసి చూపేలా మంత్రి వ్యాఖ్యలు ఉన్నాయని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

చినబాబు వస్తున్నారు.. సెలవిచ్చేయండి

మొదటి పేజీ తరువాయి

దృష్టిలో పడేందుకు అక్కడి ఎమ్మెల్యేలు చూపుతున్న అత్యుత్సాహం విద్యార్థులకు ఒక రోజు సెలవు దొరికేలా చేసింది. పాలకొల్లు, నర్సాపురం నియోజకవర్గాల్లోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను జనం తరలింపు కోసం పంపాలని ఎమ్మెల్యేల నుంచి ఆదేశాలు అందాయి. మరోవైపు విద్యాశాఖ అధికారులు కూడా అనధికారికంగా సెలవు ప్రకటించేందుకు అంగీకరించారు. దీని కోసం ఆదివారం తరగతులు నిర్వహించుకునేందుకు మౌఖికంగా అనుమతి ఇచ్చారు. ఒక మంత్రి కోసం ఇంత హడావుడి చేయడం, పాఠశాలలకు అధికారులే శెలవు ప్రకటించడం విమర్శలకు దారితీస్తోంది. ముఖ్యమంత్రి పర్యటన కోసం చేసే తంతుని ముఖ్యమంత్రి కుమారుడికి కూడా చేయడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా మారింది. మరోవైపు శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల పిల్లలను కూడా జన్మభూమి సభలకు తరలించాలని వారికి ఆదేశాలు అందినట్లు సమాచారం.

కొవ్వూరులోనూ ఇదే తంతు

వచ్చే సోమవారం తాళ్లపూడి మండలం వేగేశపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు. ఆయన పర్యటనలో భాగంగా అక్కడ జన్మభూమి సభలో పాల్గొంటారు. ఈ సభకు జనసమీకరణ బాధ్యత అధికారులకు అప్పగించారు. జన సమీకరణ కోసం ఈ ప్రాంతంలోని బస్సులను తీసుకోవడంతో వారికి సోమవారం సెలవు ప్రకటించి, ఒక రోజు ముందుగానే అంటే ఆదివారం తరగతులు నిర్వహించాలని ఇప్పటికే విద్యాశాఖ నుంచి ఆదేశాలు అందినట్లు తెలిసింది. ఈ సభకు కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు, పోలవరం నియోజకవర్గాల నుంచి రైతులను, అంగన్‌వాడీ కార్యకర్తలను తరలించేందుకు సంబంధిత అధికారులకు బాధ్యత అప్పగించారు. గోపాలపురం నియోజకవర్గంలో గోపాలపురం నుంచి 12 వాహనాల్లో, దేవరపల్లి నుంచి ఎనిమిది వాహనాలు, ద్వారకాతిరుమల నుంచి ఎనిమిది, నల్లజర్ల నుంచి ఎనిమిది వాహనాల్లో జనాన్ని తరలించాలని నిర్ణయించారు. కొవ్వూరు నియోజకవర్గంలో తాళ్లపూడి నుంచి 15 వాహనాలు, చాగల్లు నుంచి ఎనిమిది, కొవ్వూరు నుంచి 15 వాహనాల్లో, నిడదవోలు నుంచి ఎనిమిది వాహనాలు, పెరవలి ఎనిమిది వాహనాలు, ఉండ్రాజవరం ఎనిమది వాహనాలు, పోలవరం నియోజకవర్గంలో బుట్టాయిగూడెం ఎనిమిది వాహనాలు, పోలవరం ఎనిమిది వాహనాలు, జీలుగుమిల్లి ఎనిమిది వాహనాలు, కొయ్యలగూడెం నుంచి పది వాహనాల్లో జనాన్ని తరలించాలని ఆదేశించారు. ఈ బాధ్యతను వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు కొవ్వూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవోలకు అప్పగించారు.

తీరని కల..
రక్షణ ఎలా..!

- మెరైన్ పోలీస్‌స్టేషన్‌పై దోబూచులాట
- తీరంలో కొరవడిన రక్షణ
- ఆరేళ్లుగా ముందుకు కదలని ఫైల్
- ప్రతిపాదనలతో సరిపెట్టిన ప్రభుత్వం


నరసాపురం మండలం చినమైనవానిలంక తీరం

నరసాపురం:

జిల్లాలోని తీర ప్రాంతంలో మెరైన్ పోలీస్‌స్టేషన్ ప్రతిపాదన కూడా మిగిలిన హామీల మాదిరిగానే ఊరిస్తోంది. నరసాపురం తీరంలో కొంతకాలంగా మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుపై హడావుడి జరుగుతూనే ఉంది. విషయం మరుగున పడటం.. మళ్లీ తెరపైకి రావడం నాలుగైదు ఏళ్లుగా జరుగుతోంది. కొంతకాలం క్రితం అంతర్వేదిలో మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో, ఇక ఇక్కడ అలాంటి ప్రతిపాదనలు ఉండవని భావించారు. అయితే జిల్లాలో తీరప్రాంత గ్రామాలు ఎక్కువగా ఉండటంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. త్వరలో మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు అంటూ రెండేళ్లుగా హడావుడి జరుగుతుంది. కచ్చితంగా ఇక్కడ మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని పోలీస్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు చెబుతున్నారు. కొన్నేళ్ల క్రితం సముద్రమార్గం ద్వారా అంతర్జాతీయ తీవ్రవాది కసబ్‌తో సహా పలువురు తీవ్రవాదులు ముంబైలో ప్రవేశించి మారణహోమం సృష్టించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల్లో రక్షణ చర్యలపై దృష్టిపెట్టింది. దీనిలో భాగంగా నరసాపురం తీర ప్రాంతంలో మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు.

అనుకున్నది ఇక్కడ.. అయ్యింది అక్కడ

నరసాపురంలో మైరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ఆరేళ్ల క్రితం 2012లో దాదాపుగా రంగం సిద్ధం చేశారు. కలెక్టర్, ఎస్పీతో కూడిన ప్రతినిధి బృందం నరసాపురం తీరగ్రామాల్లో పర్యటించింది. నరసాపురం మండలం చినమైనవానిలంక, మొగల్తూరు మండలం పేరుపాలెం ప్రాంతాలు పరిశీలించారు. చినమైనవానిలంకలో ఓ ప్రాంతాన్ని స్టేషన్ ఏర్పాటుకు అనువుగా గుర్తించారు. ముందుగా మన జిల్లాలోని తీరప్రాంతంలోనే మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఏం జరిగిందో తెలియదు కాని అనూహ్యంగా ప్రతిపాదనలో లేని తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో 2013లోనే మెరైన్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. జిల్లాలో మాత్రం పెండింగ్‌లో పెట్టారు.

జిల్లాలో అవసరం

జిల్లాలో 19 కిలోమీటర్లు మేర తీరం ఉన్న ప్రాంతం నరసాపురం. తరచూ ప్రకృతి విపత్తులకు గురికావడం వంటి ఇబ్బందులరీత్యా ఇక్కడ మైరైన్ పోలీస్‌స్టేషన్ అత్యంత అవసరమని నిపుణులు గుర్తించారు. మెరైన్ పోలీస్‌స్టేషన్ అందుబాటులో ఉంటే కేవలం తీరప్రాంత భద్రత, రక్షణ అనే కాకుండా ఇతర ఉపయోగాలు ఉంటాయి. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడం, వారికి ప్రాణహాని కలగకుండా రక్షించడం మెరైన్‌స్టేషన్ సిబ్బంది చేస్తుంటారు. బోట్లు, విపత్తు రక్షణ సామగ్రి వారి వద్ద అందుబాటులో ఉండటం ఉపయోగంగా ఉంటుంది. సునామీ సమయంలోనూ, ప్రకృతి విపత్తుల సమయంలో జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఇక్కడ మెరైన్ పోలీస్‌స్టేషన్ అవసరాన్ని గుర్తించిన జిల్లా పోలీస్‌శాఖ మరోసారి కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టింది. ఇంతకు ముందు ఎస్పీగా పనిచేసిన భాస్కర్‌భూషణ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన కూడా స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. ఫైల్ మాత్రం పెండింగ్‌లోనే ఉంది.

స్థలం అందుబాటులో ఉంది

నరసాపురం తీరంలో మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల సమస్య లేదు. స్థలం కావాలంటే సేకరించి ఇవ్వొచ్చు. గతంలో గుర్తించామని చెబుతున్న చినమైనవానిలంకలో కూడా ప్రభుత్వ భూములు ఉన్నాయి. నేను బాధ్యతలు తీసుకున్న తర్వాత మెరైన్ పోలీస్‌స్టేషన్ అంశం నా దృష్టికి రాలేదు. ప్రతిపాదన వస్తే భూమి సేకరించి ఇస్తాం.

– సుమిత్‌కుమార్‌గాంధీ, సబ్‌కలెక్టర్

గట్టు.. కొల్లగొట్టు!

రైతుల పొలంలోకి రహదారి కోసమట..!


పొక్లయిన్‌తో పోలవరం కుడి కాలువ గట్టు తవ్వుతున్న దృశ్యం


దారి తవ్విందిలా..

నల్లజర్ల: పోలవరం కుడి కాలువ గట్టు.. ఎక్కడ ఎవరు ఏ పని చేపట్టినా అందరి దృష్టి కాలువ గట్టుపైనే పడుతోంది. భవిష్యత్తులో ఎక్కడ కాలువకు గండి పడినా అత్యవసరంగా వినియోగించుకునేందుకు వేసిన గట్టు ఇలా తరిగిపోతోంది. కాలువ తవ్వకం కోసం సేకరించిన భూమి పూర్తిగా వినియోగించకపోవడంతో ఆయా ప్రాంతాల్లోని మట్టిని తరలించి రైతులు మళ్లీ సేద్యం ప్రారంభించారు. ఈనేపథ్యంలో నల్లజర్ల మండలం అనంతపల్లి సైఫన్‌కు కుడి వైపు గట్టుకు ఆవల ఉన్న రైతులు మార్గం కోసం మొత్తం గట్టును తవ్వేశారు. ఇందుకు ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం ఉందని తెలిసింది. ఇలా దాదాపు అర కిలోమీటరు పొడవునా 30 అడుగుల లోతుగా గట్టును తవ్వగా వచ్చిన మట్టిని సమీప ఇటుక బట్టీ యజమానులు పట్టుకుపోయారు. మట్టి తరలింపులో ఏర్పడ్డ తగాదా కారణంగా ఇందులో ఒకరు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించకపోవడంతో నాలుగు రోజుల్లోనే పనిపూర్తయింది. గతంలో ఇదే ప్రాంతంలో తమ పొలాలకు వెళ్లేందుకు రహదారి ఉండేదని, ప్రస్తుతం లేకపోవడంతో ఈ పని చేపట్టామని రైతులు కిమిడి శ్రీను, బూరెల సత్తియ్య, తాడ్రి పెద్దిరాజు, చాపల మాణిక్యం తదితరులు అంటున్నారు. దీనిపై సంబంధిత ఈఈ శేషుబాబును వివరణ కోరగా విషయం తమ దృష్టికి వచ్చిందని డీఈ రామకృష్ణను అక్కడకు పంపి విచారణ చేపట్టామని, రైతులు రహదారి కోసమే గట్టును తొలగించినట్టు గుర్తించామని చెప్పారు.

చౌక డిపోలపై విజిలెన్స్ దాడులు

కామవరపుకోట: కామవరపుకోటలోని కళ్లచెరువు, కేఎస్ రామవరం, జీలకర్రగూడెంలో చౌకడిపోలపై గురువారం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. కేఎస్ రామవరం డిపోలో 7 క్వింటాళ్ల 24 కేజీల బియ్యం తక్కువగా, 46 కేజీల పంచదార ఎక్కువగా ఉందని సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహసీల్దార్ ఆర్వీ మురళీకృష్ణ తెలిపారు. జీలకర్రగూడెం షాపులో 10 క్వింటాళ్ల 85 కేజీల బియ్యం తక్కువగా, 15 కిలోల పంచదార ఎక్కువగా ఉందని, డీలర్లపై 6ఏ కేసు నమోదు చేసినట్టు డీటీ మురళీకృష్ణ తెలిపారు. విజిలెన్స్ సీఐ జీవీవీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు జరిగాయని ఎస్సై ఏసుబాబు ఏజీ (మైన్స్) జి.జయప్రకాష్ పాల్గొనట్టు చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నాలుగు రోజుల జైలు

ఏలూరు టౌన్ : మద్యం తాగి వాహనాలు నడిపితే శిక్ష తప్పదని ఏలూరు ట్రాఫిక్ డీఎస్పీ పి.భాస్కరరావు హెచ్చరించారు. డిసెంబర్ 31న ఏలూరు నగరంలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగిన వ్యక్తికి న్యాయమూర్తి నాలుగురోజుల జైలు శిక్ష విధించినట్టు చెప్పారు. కృష్ణాజిల్లా పల్లివాడకు చెందిన చింతల జోషి అనే వ్యక్తి తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడన్నారు. అతడికి ఎక్సైజ్ బెంచ్ కోర్టు న్యాయమూర్తి నాలుగు రోజుల జైలు, రూ.2 వేల జరిమానా విధించారని చెప్పారు.

నాలుగు రోజులైనా జాడలేని ఆచూకీ

మొగల్తూరు: మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌లో గల్లంతైన విద్యార్థి ఆచూకీ నాలుగురోజులైనా తెలియలేదు. విద్యార్థి బంధువులు, కుటుంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. యలమంచిలి మండలం కలవపూడిలోని జోగయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అండ్ సైన్స్‌కు చెందిన 21 మంది విద్యార్థులు ఈ నెల 1న పేరుపాలెం బీచ్‌కు వచ్చారు. వీరిలో తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోటి గ్రామానికి చెందిన తిగురుపల్లి మెహిపాల్ అంబేడ్కర్ (17) అనే విద్యార్థి సముద్రంలో గల్లంతయ్యాడు. అప్పటినుంచి అంబేడ్కర్ ఆచూకీ కోసం పోలీసులు, విద్యార్థి కుటుంబసభ్యులు తీరం వెంబడి గాలిస్తున్నా ఆచూకీ తెలియరాలేదు.

ప్రాణం తీసిన ‘దమ్ము’

ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

జంగారెడ్డిగూడెం రూరల్: దమ్ము ట్రాక్టర్ తిరగబడి ఒక వ్యక్తి మృతిచెందిన ఘటన జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. లక్కవరానికి చెందిన కంభపు శ్రీను (39) తన సొంత ట్రాక్టర్‌తో రైతుల పొలాల్లో దమ్ము చేసేందుకు కిరాయికి వెళుతుంటాడు. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో గ్రామంలోని బిక్కిన వీర్రాజు పొలంలో దమ్ము చేసేందుకు వెళ్లాడు. వేకువజాము కావస్తున్నా శ్రీను ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలానికి వెళ్లి చూడగా ట్రాక్టర్ బోల్తాపడి శ్రీను మట్టిలో కూరుకుపోయి మృతిచెంది పడి ఉన్నాడు. దమ్ము పూర్తి చేసుకుని గట్టు ఎక్కుతున్న సమయంలో ట్రాక్టర్ తిరగబడి శ్రీను మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వి.జగదీశ్వరరావు చెప్పారు.


శ్రీను మృతదేహం

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

భీమడోలు: ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు మృతిచెందాడు. భీమడోలు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దుద్దేపూడి పంచాయతీ పరిధిలోని అన్నేవారిగూడెంకు చెందిన వృద్ధుడు పులిపే కృష్ణమూర్తి (70) మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. అన్నేవారిగూడెంకు చెందిన కృష్ణమూర్తి మతిస్థిమితం కోల్పోవడంతో పాటు ఆదరించేవారు లేక ఈనెల 2న తన ఇంట్లో పురుగు మందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని స్థానికులు ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై శ్రీరామ గంగాధర్ చెప్పారు.

ఆటో నడుపుతూ డ్రైవర్‌కు గుండెపోటు

ఆస్పత్రికి తరలించేలోపు మృతి


గుండెపోటుతో రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్ ఏబేలు

ఏలూరు టౌన్ : ఏలూరులో ఆటో నడుపుతూ డ్రైవర్ అకస్మాత్తుగా గుండెపోటుతో రోడ్డున పడటంతో ప్రయాణికులు బెంబేలెత్తారు. ఆటోడ్రైవర్‌ను హుటాహుటిన ప్రభుత్వాస్పత్రికి తరలించగా మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. వివరాలిలా ఉన్నాయి. అమ్మపాలెంకు చెందిన రేమిల్లి రాజారావు అలియాస్ ఏబేలు ఆటో నడుపుతూ గురువారం ఏలూరు వచ్చాడు. ప్రభుత్వాస్పత్రి వద్ద ప్రయాణికులను ఎక్కించుకుని సమీపంలోని ఆంధ్రా టీస్టాల్ వద్దకు వచ్చేసరికి రాజారావుకు గుండెపోటు రావటంతో ఆటోలో నుంచి రోడ్డుపై పడ్డాడు. ఆటో అదుపుతప్పి వెళుతుండగా స్థానికులు నిలువరించి ఆపారు. ఏబేలును ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు అతడిని పరిశీలించి మృతిచెందినట్టు నిర్ధారించారు. ఏబేలు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని, ఇటీవల ఆపరేషన్ కూడా చేయించుకున్నట్టు బంధువులు చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పశ్చిమగోదావరి | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

అరచేతిలో వ్యవసాయం

- అన్నదాత చెంతకే అద్దె యంత్రాలు
- దళారులకు చెక్ పెట్టేందుకు అవకాశం
- 'రైతు సేవ 'యాప్‌తో అనేక ప్రయోజనాలు

నిడమర్రు : రైతులకు పలు రకాల సేవలను అనుసంధానం చేస్తూ ఏపీ వ్యవసాయశాఖ అధికారులు 'రైతు సేవ' అనే యాప్‌ను రూపొందించినట్టు నిడమర్రు మండల వ్యవసాయ అధికారిణి బి. సంధ్య తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ సిబ్బంది స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులకు ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసి, ఈ యాప్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ 'రైతు సేవ' యాప్ గురించి ఆమె వివరించారు.

అన్ని రకాల సేవలు

ఈ యాప్ ద్వారా రైతులకు కావల్సిన అన్ని రకాల సేవలు నిక్షిప్తం చేశారు. సాగులో యంత్రాల వినియోగం, యంత్రాల అద్దె లభ్యత, యాజమాన్య పద్ధతులు, విత్తనాలు, ఎరువులు, పరికరాలు, పశు సంపద, చీడపీడలు, సేంద్రియ ఎరువులు, కౌలు రిజిస్ట్రేషన్, సాగునీరు, నర్సరీలు, రుణ సేవలు, పంటల బీమా, సబ్సిడీ, వివిధ వీడియోలు తదితర సేవలు పొందవచ్చు.

రైతు సేవ యాప్ డౌన్‌లోడ్ ఇలా..

స్మార్ట్ ఫోన్ కలిగిన రైతులు, యంత్రాల యజమానులు ఇంటర్‌నెట్ నుంచి http:// 65.19.149.158/mEquipment_Test/FarmerAPP.apk అనే లింక్ ద్వారా ఈ రైతు సేవ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

- యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్నాక, కనిపించే యాప్ ముఖచిత్రంలో రైతులు వారి మొబైల్ నంబర్, ఆధార్ నెంబరు నమోదు చేసుకోవాలి. తర్వాత యాప్ అందించే ట్యాగులు దర్శనమిస్తాయి. అవసరమైన ట్యాగును క్లిక్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. నమోదు చేయవచ్చు.

యాప్‌లోని ట్యాగుల్లో ఇలా..

- **మై ప్రొఫైల్స్ :** రైతు, పంట సాగు భూమి తదితర వివరాలు
- **మై ల్యాండ్ :** మీ భూమి సర్వే వివరాలు
- **కౌలు భూమి:** కౌలు భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
- **మై క్రాప్:** పండించిన వివరాలు నమోదవుతాయి.
- **వాటర్:** దగ్గరలో సాగునీటి సౌకర్యం, చెరువులు, ఎన్‌టీఆర్ జలసిరి, భూపరీక్ష నివేదికలు, మైక్రో ఇరిగేషన్ పరికరాల కోసం రిక్వస్ట్
- **సీడ్స్ :** దగ్గరలో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్న ప్రదేశాలు/లేదా మీ వద్ద అందుబాటులో ఉన్న విత్తనాలు నమోదు
- **ఫెర్టిలేజర్స్:** కావల్సిన కాంప్లెక్స్, డీఏపీ, ఎండీపీ, యూరియా తదితర ఎరువులు, వాటి ధర, దూరం
- **లైవ్ స్టాక్:** మీ వద్ద ఉన్న పశుసంపద, కొనుగోలు చేసే ఆవులు
- **ఎక్యూప్‌మెంట్:** ఇందులో పరికరాల విభాగంలో రైతుకు అవసరమైన పరికరాలను నమోదు చేస్తే వారికి దగ్గరలో ఉన్న యంత్రాల యజమానుల జాబితా ప్రత్యక్షమవుతుంది. అక్కడే అద్దె ధరలు, యంత్రాల అందుబాటు వివరాలు కలిపిస్తాయి. రైతు అవసరమైన పరికరాలను ఎంపిక చేసుకుంటే సంబంధిత యంత్రం యజమానికి ఎస్ఎంఎస్ వెళుతుంది.
- **మార్కెట్:** రైతులు తమ వద్ద ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకోవచ్చు. రైతుల వద్ద ఉన్న ఉత్పత్తులనూ నమోదు చేసుకుంటే, ఆసక్తి ఉన్న కొనుగోలుదారులు రైతును సంప్రదించి కొనుగోలు చేసుకోవచ్చు. దీంతో రైతుకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

ఇంకా అనేక సేవలు

ఇంకా ఆక్వా సర్వీసు, నారు, నర్సరీ, వర్మీ కంపోస్ట్, రుణాలు ఇతర వివరాలతోపాటు మీ మండలానికి సంబంధిచిన వ్యవసాయ అధికారుల మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచారు.

పనిముట్లు కోసం నేరుగా దరఖాస్తు



ఈ యాప్ ద్వారా రైతే అవసరమైన వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై దరఖాస్తు చేయవచ్చు. తోటి రైతులు, ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉన్న యంత్రాల వివరాలు నమోదు చేయడం ద్వారా రైతుకు నచ్చిన యంత్రాన్ని ఎంపిక చేసుకోవచ్చు. ఈ యాప్ స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతీ రైతు కుటుంబంలో ఇన్‌స్టాల్ చేశాం. ప్రయోగాత్మకంగా ఈ యాప్ మన జిల్లా నుండి శ్రీకారం చుట్టారు. ఇది గూగుల్ ప్లే స్టోర్‌లో లభించదు. అవసరమైన వారు స్థానిక వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి యాప్ లింక్ ఉచితంగా పొందవచ్చు.

– బి. సంధ్య, మండల వ్యవసాయ అధికారిణి, నిడమర్రు

ధరలు

చేపలు (భీమవరం) (కేజీ రూ.)

శీలావతి–105 కట్లు–105

వనామీ రొయ్యలు (భీమవరం)



30 కౌంటు 430, 40 కౌంటు 375
50 కౌంటు 345, 60 కౌంటు 315
70 కౌంటు 300, 80 కౌంటు 280
90 కౌంటు 260, 100 కౌంటు 240

నిమ్మకాయలు (ఏలూరు)



గరిష్టం : 1500 కనిష్టం : 1300
సగటు : 1000

ఏలూరు వాతావరణం

గరిష్టం : 28.8 | కనిష్టం : 19.4

నేడు : ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదకరం. రాత్రి ఆకాశం నిర్మలం
గరిష్టం 30 డి.సె. కనిష్టం 20 డి.సె.

రేపు: పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 20 డి.సె.

ఆదివారం : పిల్ల గాలులు వీస్తాయి. పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 21 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి. **సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

తాడేపల్లిగూడెం రైల్వే సమాచారం

విజయవాడ వైపు

12739	విశాఖపట్నం– సికింద్రాబాద్	00:13	12863	హౌరా – యశ్వంత్‌పూర్	14:28
12703	హౌరా – సికింద్రాబాద్	01:09	57226	విశాఖపట్నం– విజయవాడ	14:41
11020	భువనేశ్వర్–ముంబై(సీఎస్‌టీ)	02:33	13351	ధన్‌బాద్ టాటానగర్–అలెప్పీ	15:28
67262	రాజమండ్రి – విజయవాడ	04:43	12717	విశాఖపట్నం– విజయవాడ	16:19
57272	రాయగడ – విజయవాడ	05: 00	18047	హౌరా –వాస్కోడిగామా	16:27
57232	కాకినాడ పోర్ట్ – విజయవాడ	07:11	18463	భువనేశ్వర్– బెంగళూరు సిటీ	16:56
17206	కాకినాడ – సాయినగర్	07:58	17488	విశాఖపట్నం– తిరుపతి	18:05
12841	హౌరా – చెన్నై సెంట్రల్	08:16	12839	హౌరా – చెన్నై సెంట్రల్	18:16
18645	హౌరా–హైదరాబాద్	08:27	12842	చెన్నై సెంట్రల్ –హౌరా	18:40
12805	విశాఖ – సికింద్రాబాద్	09:56	67299	రాజమండ్రి– విజయవాడ	18:23
57258	కాకినాడ – తిరుపతి	10:23	12861	విశాఖపట్నం– నిజాముద్దీన్	19:00
17221	కాకినాడ –లోకమాన్య	10:28	12727	విశాఖపట్నం– హైదరాబాద్	21:28
17240	విశాఖపట్నం– గుంటూరు	11:29	12737	కాకినాడ – సికింద్రాబాద్	22:24
12803	విశాఖపట్నం–నిజాముద్దీన్	11:53	12830	భువనేశ్వర్ – చెన్నై	22:06
22807	సంత్రాగచ్చి – చెన్నై	11:57	18509	విశాఖపట్నం– నాందేడ్	23:20

విశాఖపట్నం వైపు

12728	హైదరాబాద్–విశాఖపట్నం	00:40	12864	యశ్వంత్‌పూర్–హౌరా	10:58
12740	సికింద్రాబాద్–విశాఖపట్నం	03:13	17238	గుంటూరు– విశాఖపట్నం	11:13
18048	వాస్కోడిగామా– హౌరా	04:17	12804	నిజాముద్దీన్–విశాఖపట్నం	12:38
12738	సికింద్రాబాద్– కాకినాడ పోర్టు	04:38	12806	సికింద్రాబాద్–విశాఖపట్నం	14:58
17487	తిరుపతి – విశాఖపట్నం	04:58	57257	తిరుపతి– కాకినాడ పోర్టు	15:03
18510	నాందేడ్ – విశాఖపట్నం	05:13	11019	ముంబై– భువనేశ్వర్	15:38
12829	చెన్నై– భువనేశ్వర్	05:33	22808	సంత్రాగచ్చి–చెన్నై	15:48
67300	విజయవాడ– రాజమండ్రి	06:58	12842	చెన్నై–హౌరా	16.38
12718	విజయవాడ – విశాఖపట్నం	07:22	17205	సాయినగర్‌షిర్డీ–కాకినాడ టౌన్	16: 58
12840	చెన్నై – హౌరా	07:58	18646	హైదరాబాద్ – హౌరా	18:14
18464	బెంగళూరు– భువనేశ్వర్	08:13	57231	విజయవాడ– కాకినాడ పోర్టు	19:23
12864	నిజాముద్దీన్ – విశాఖపట్నం	08:23	67261	విజయవాడ–రాజమండ్రి	20:43
13352	అలెప్పీ–టాటానగర్	08:48	12704	సికింద్రాబాద్–హౌరా	22:59
17222	లోకమాన్యతిలక్–కాకినాడ	10:24	57271	విజయవాడ–రాయగడ	23:19
57225	విజయవాడ–విశాఖపట్నం	10:52			

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జంగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే



బంగారం (10 గ్రాములు) (నరసాపురం)

24 క్యారెట్లు రూ. 29,880
22 క్యారెట్లు రూ. 27,980
వెండి(కిలో) రూ. 38,815

కొబ్బరి (పాలకొల్లు) (వెయ్యింటికి)

పాతకాయ రూ. 11,000
కొత్తకాయ రూ. 9,600

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



మురుగుతో జల కాలుష్యం



పెనుగొండ చాకలి చెరువులో కలుస్తున్న మురుగు



ఎల్లప్ప కాలువలో కలుస్తున్న గ్రామంలోని మురుగు డ్రైయిన్



నర్సాపురం ప్రధాన కాలువలోకి చేరుతున్న మురుగు

- ప్రకటనలకే పరిమితమైన భూగర్భ డ్రెయినేజీ ప్రతిపాదనలు
- కలుషితమవుతున్న నరసాపురం కాలువ

పెనుగొండ:

గ్రామాల్లోని మురుగు పంట కాలువలు, ప్రధాన కాలువల్లోకి చేరుతుండడంతో జల కాలుష్యంతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పెనుగొండలో పరిస్థితి మరీ అధ్వానంగాఉంది. గ్రామంలోని మురుగు కాలువలన్నీ చెరువులు, పంట కాలువలు, ప్రధాన కాలువలోకి చేరుతుండడంతో తాగు, సాగు నీటికి నానావస్థలు పడుతున్నారు. భూగర్భ డ్రెయినేజీ ప్రతిపాదనలు వచ్చినా, ప్రకటనలు ఆర్భాటపు ప్రచారంగానే మిగిలిపోతున్నాయి. హడావుడిగా సర్వే నిర్వహించినా, అనంతరం ప్రక్రియ నత్త నడకన సాగుతుంది. ప్రధానంగా పెనుగొండ వంతెన వీధిలోని మురుగు డ్రెయిన్లలోని మురుగంతా డెల్టాలో ఎన్నో గ్రామాలకు సాగు నీరు, తాగునీరు ఇచ్చే నరసాపురం కాలువలోకి దశాబ్ద కాలం నుంచి చేరుతోంది. అదేవిధంగా చెరుకువాడ, ప్రధాన బజారు రోడ్డు మురుగు అంతా వందలాది ఎకరాలకు సాగు నీరందించే ఎలప్ప కాలువలోకి ఇవ్వడంతో పంట కాలువ కాస్తా మురుగు కాలువగా మారిపోయింది. ఇదే పరిస్థితి ఆచంట ఓల్డ్ చానల్‌కుఉంది. పంట కాలువలు, ప్రధాన కాలువల పరిస్థితి ఇలా ఉండగా, గ్రామంలో సగంమందికి పైగా దుస్తులు శుభ్రంచేసే చాకలి చెరువులోకి మురుగు ప్రవహిస్తున్నా ఆ ప్రాంతంలోనే దుస్తులు ఉతుకుతున్నారు. దీంతో జల కాలుష్యంతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామంలోని మురుగంతా నక్కల డ్రెయిన్‌లోకి పంపే విధంగా గతంలో పనులు ప్రారంభించినా, మధ్యలోనే అటకెక్కాయి. దీంతో భూగర్భ డ్రెయినేజీ ప్రతిపాదనలు తెరమీదకు వచ్చాయి. దీనికనుగుణంగా డ్రెయినేజీ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి జీఓ నం. 568ను ఆగస్టులో విడుదల చేసింది. పెనుగొండ నుంచి 64 కిలోమీటర్ల 600 మీటర్ల డ్రెయిన్ నిర్మాణానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు 70 శాతం రూ.11,30,47,000, 14వ ఆర్థికసంఘం నిధులు, పంచాయతీ నిధులు 10 శాతం రూ.1,13,47,000, సీపీఆర్ కన్వేషన్స్ నిధులు 20 శాతం రూ.3, 22,98,000 మంజూరు చేయడానికి జీఓ విడుదల చేశారు. పంచాయతీ నిధులతో కలిపి 64.6 కిలోమీటర్ల నిర్మాణానికి రూ,16,14,95,000 నిధులు కేటాయించినట్లు ప్రకటించారు. దీనిపై ఇంతవరకు ఎలాంటి ముందడుగు కనిపించడంలేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సత్వరం స్పందించి భూగర్భ డ్రెయినేజీ త్వరితగతిన ప్రారంభించి జల కాలుష్యంనుంచి ప్రజలను రక్షించాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

సంచార ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఆచంట: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో చంద్రన్న సంచార చికిత్స వాహనాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్‌చేయాలని జిల్లా యూనియన్ అధ్యక్షుడు ఎ.సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బి.పెద చిట్టిబాబు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో కోరారు. గత ఎనిమిదేళ్లుగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నవారిని ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా అలవెన్స్‌లు చెల్లించాలని, చంద్రన్న సంచార చికిత్స వాహనాలలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి జాబ్ చార్ట్ అమలు చేయాలని అన్నారు. మహిళలకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, అక్రమ బదిలీలు, మెమోలు ఉపసంహరించుకోవాలని కోరారు.

పడకేసిన నిర్మాణాలు



పెదమల్లంలో అసంపూర్తిగా భవన నిర్మాణం



కందరవల్లిలో మధ్యలోనే నిలిచిపోయిన పనులు

మైనర్ పంచాయతీలపై ఆర్థిక భారం

ఆచంట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు మైనర్ పంచాయతీలకు భారంగా మారాయి. దీంతో ఆ నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. ముందుకు సాగడం లేదు. ఆచంట మండలంలో శిథిలావస్థకు చేరిన పెదమల్లం, శేషమ్మచెరువు, కందరవల్లి, ఎ.వేమవరం గ్రామ పంచాయతీలకు ఒక్కో భవనానికి రూ.15 లక్షలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కో గ్రామ పంచాయతి 30 శాతం కంట్రిబ్యూషన్ పంచాయతీ చెల్లించాలని ఆంక్షలు విధించింది. ఈ లెక్కన ప్రతి పంచాయతీ రూ.4.50 లక్షలు నిధులు కంట్రిబ్యూషన్ కింద భవన నిర్మాణ పనులకు చెల్లించాల్సి ఉంది. జీత భత్యాల చెల్లింపులకే అవస్థలు పడుతున్న మైనర్ పంచాయతీలకు నిధులు వెచ్చించే పరిస్థితులు లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. పెదమల్లం, ఎ.వేమవరం, కందరవల్లి గ్రామాల్లో పంచాయతీలు పునాధుల్లోనే ఆగిపోయాయి. ఒక పక్క గ్రామ పంచాయతీలకు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తమ హయాంలో పనులు పూర్తవుతాయో లేదోనన్న ఆందోళన పాలకవర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిబంధనలు సడలించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంట్రిబ్యూషన్ 10 శాతానికి కుదిస్తే తప్ప నిర్మాణాలు పూర్తి చేసే పరిస్థితి లేదని సర్పంచ్‌లు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు కోరుతున్నారు.

ఘనంగా షిర్డీ సాయి పూజలు



వడలిలోని సాయినాథుడు

పెనుగొండ: వడలి అగస్తేశ్వరసాయి నాథుడి ఆలయంలో పూజలు వైభవంగా నిర్వహించారు. సాయినాథుడి తులసిమాలతో అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జామున కాగడ హారతిని ఇచ్చి, సామూహిక భజనలు చేశారు. కార్యక్రమంలో సాయి అగస్తేశ్వర సేవా సమితి అధ్యక్షుడు అనుపోజు దినేష్‌బాబు, కార్యదర్శి ఉప్పలపాటి చంటి, పేరిచర్ల నాగశ్రీను, గుర్రం బాబ్జి పాల్గొన్నారు.

పెనుగొండలో ..

సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం నుంచి సాయి బాబాకు పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. పూజా కార్యక్రమాలు అనంతరం భజనలు నిర్వహించి, రాత్రి సాయిబాబాను పల్లకి సేవతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిద్ధాంతంలో..

శ్రీజ్ఞాన సరస్వతి అయ్యప్ప స్వామి సాయి ఆలయంలోనూ, స్థానిక కమ్మవారి ఆలయంలోనూ సాయి నాథుడికి పూజలు ఘనంగా నిర్వహించారు. జ్ఞాన సరస్వతి సాయి ఆలయంలో ప్రధాన అర్చకుడు ఎన్.సాంబశివరావు ఆధ్వర్యంలో సాయి నామార్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి



పెనుగొండ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు

పెనుగొండ: సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.అన్నపూర్ణ అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పెనుగొండలోని ఎస్వీకేపీ అండ్ ఎస్కేవీఆర్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీనిల్లోవిజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు మేడపాటి సూర్యకుమారి, కార్యదర్శి డాక్టర్ ఎం.షాలినీ, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో అందరికి ఆరోగ్యం

పోడూరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని మట్టపర్రు సర్పంచ్ తంగెళ్ల వెంకటలక్ష్మి అన్నారు. పంచాయతీలో గురువారం ఆత్మగౌరవ దీక్షనిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్నతనం నుంచి పరిశుభ్రతపై అవగాహన కల్గి ఉండాలన్నారు. గ్రామంలో ఇంటింటా నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

వంతులవారీ విధానం ఖరారు

నిడదవోలు :

పశ్చిమ డెల్టాలో రబీ సాగుకు వంతుల వారీ సాగునీటి విధానాన్ని ఉన్నతాధికారుల ఖరారు చేశారు. ఈ మేరకు గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏప్రిల్ ఒకటి వరకూ ఈ విధానం అమలు కానుంది. డెల్టాలో గురువారం నుంచి ఈనెల 9వ తేది ఉదయం 6 గంటల వరకు ఐదు రోజులపాటు మొదటి వంతులో నీరు సరఫరా చేస్తారు. రెండో వంతు 9వ తేదీ నుంచి ఐదురోలపాటు ఉంటుంది. ఇలా ప్రతి ఐదు రోజులకూ వంతులు మారుతుంటాయి. ప్రస్తుతం నిడదవోలు మండలం విజ్జేశ్వరం హెడ్ స్లూయిజ్ నుంచి పశ్చిమడెల్టా ప్రధాన కాలువకు 4,600 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



నిడదవోలులో పశ్చిమడెల్టా ప్రధాన కాలువ

మొదటి వంతు ప్రాంతాలివే..

పశ్చిమడెల్టా పరిధిలో నరసాపురం కాలువ పరిధిలో కవిటం లాకు వరకూ మొదటి వంతులో నీటిని విడుదల చేయనున్నారు. అలాగే బ్యాంకు కాలువకు పెరవలి మండలం తీపర్రు లాకుల నుంచి సిద్ధాంతం లాకుల వరకు, తణుకు కాలువకు గోస్తనది లాకు నుంచి మాముడూరు లాకుల వరకు, అత్తిలి కాలువకు శెట్టిపేట స్లూయిజ్ నుంచి గుడిచర్ల లాకుల వరకు, వెంకయ్య వయ్యేరు కాలువకు, ఉండి కాలువ నుంచి చిలకంపాడు లాకులు, కలిసిపూడి వరకు, జంక్షన్ కాలువ నుంచి మిడ్ లెవెల్ చానల్ వరకు, ఏలూరు కాలువకు సగం ఆయకుట్టుకు మొదటి వంతులో నీటిని విడుదల చేస్తారు.

రెండో వంతు ప్రాంతాలివే..

నరనసాపురం కాలువ పరిధిలో కవిటం నుంచి మొగల్తూరు లాకుల వరకు రెండో వంతులో సాగునీరు విడుదల చేసేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సిద్ధాంతం లాకుల నుంచి లక్ష్మీపాలెం లాకుల వరకు, మాముడూరు లాకుల నుంచి భీమవరం లాకుల వరకు, రేలంగి చానల్ నుంచి యలమంచిలి వరకు, వెంకయ్య వయ్యేరు కాలువ నుంచి బి.కొండేపాడు కాలువకు రెండో వంతులో నీరు సరఫరా చేస్తారు.

ఆక్వా సాగుకు నర్సరీ ట్యాంకులు ఉపయోగం





సదస్సుకు హాజరైన ఆక్వా రైతులు, మాట్లాడుతున్న యు.కె.విశ్వనాథరాజు

భీమవరం(ప్రకాశం చౌక్) : ఆక్వాసాగుకు నర్సరీ ట్యాంకులు ఎంతో ఉపయోగమని ఆనంద గ్రూపు సంస్థల చైర్మన్ యు.కె.విశ్వనాథరాజు చెప్పారు. ఇప్పటికే ఈ ట్యాంకులను తైవాన్, థాయ్‌లాండ్ వంటి దేశాల్లో వినియోగిస్తున్నారని వివరించారు. గురువారం హోటల్ ఆనందలో ఆర్ఎస్ పోలీమర్స్ ఆధ్వర్యంలో ఆక్వా సాగులో నర్సరీ ట్యాంకుల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో విశ్వనాథరాజు మాట్లాడుతూ ఆక్వా కోసం ప్రత్యేకంగా తయారు చేసిన నర్సరీ ట్యాంకుల్లో రొయ్య పిల్లను 30 రోజులపాటు పెంచడం వల్ల ఎటువంటి వ్యాధులూ సోకవని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఆ తర్వాత రొయ్యపిల్లను ప్రధాన చెరువులో వేసి 60 రోజులు పెంచుకోవచ్చని చెప్పారు. దీనివల్ల మంచి దిగుబడి వస్తుందన్నారు. తాము ఇతర దేశాల్లో ఈ పద్ధతిని పరిశీలించి ఇక్కడ చెరువుల వద్ద ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఆర్ఎస్ పోలీమర్స్ ప్రతినిధి సిద్ధార్థ్ మెహతా(న్యూఢిల్లీ) మాట్లాడుతూ తమ సంస్థ ఆక్వా రైతుల కోసం ప్రత్యేకంగా మూడు రకాల నర్సరీ ట్యాంకులను అందుబాటులో ఉంచిందన్నారు. 2 వేల లీటర్ల సామర్థ్యం నుంచి 4 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేయగల ట్యాంకులు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ పోలీమర్స్ నర్సరీ ట్యాంకుల ఆంధ్రప్రదేశ్ పంపిణీదారుడు కంతేటి వెంకట్రాజు మాట్లాడుతూ త్వరలో భీమవరం ప్రాంతంలో నర్సరీ ట్యాంకుల మోడల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆక్వా రైతు సంఘ అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు, ఆక్వా రైతులు దాట్ల బోసురాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్‌ను వినియోగించుకోండి : సీఎండీ

తాళ్లపూడి : రైతులు సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలని ఏపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర సూచించారు. మండలంలోని రాగోలపల్లిలో గురువారం సోలార్ పంపు సెట్‌ను సీఎండీ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతుల నుంచి, విద్యుత్ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు రూ.5 లక్షల విలువ చేసే సోలార్ పంప్‌సెట్‌ను రూ.1.55లక్షలకే ఇస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఏడీఏ ఎం.కృష్ణనాయక్, ఏఈ ఐ.మల్లేశ్వరరావు, సబ్ ఇంజినీర్ శ్రీనివాసరావు, లైన్‌మెన్‌లు ఉన్నారు.



రాగోలపల్లిలో సోలార్ పంప్ సెట్ ను పరిశీలిస్తున్న సీఎండీ దొర

నవోదయం.. భవిత బంగారం

జంగారెడ్డిగూడెం రూరల్: జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. వచ్చేనెల 10న ప్రవేశ పరీక్ష జరుగనున్న నేపథ్యంలో జిల్లాలో 6,402 మంది సిద్ధమవుతున్నారు. నవోదయలో సీటు సాధిస్తే విద్యార్థుల భవిష్యత్తు వెనుదిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి ఉండదు. ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉచితంగా విద్యనభ్యసించడంతో పాటు వివిధ క్రీడాంశాల్లో ప్రత్యేక శిక్షణ ఉంటుంది. దీంతో ఏటా నవోదయ ప్రవేశ పరీక్షకు పోటీ పెరుగుతోంది. జిల్లాలో 80 సీట్ల ప్రవేశానికి జరిగే పరీక్షకు గతేడాది 3,973 మంది దరఖాస్తు చేయగా ఈఏడాది ఈ సంఖ్య 6,402కు చేరింది. ఈ ఏడాది 29 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి రేణుక తెలిపారు.

100 మార్కులకు పరీక్ష

100 మార్కులు ఉండే ఎంపిక పరీక్షల్లో మేధాశక్తికి 50 మార్కులు, గణితం 25 మార్కులు, భాషకు 25 మార్కులు ఉంటాయి. ఏటా జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోంది. నవోదయలో సీటు పొందిన విద్యార్థులు జిల్లాలోని పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయలో విద్యనభ్యసించాల్సి ఉంటుంది.



జంగారెడ్డిగూడెం మండలం అమ్మపాలెంలో నవోదయ ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇస్తున్న హెచ్ఎం షరీఫ్

నవోదయలో ఇలా..

- ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఉచిత విద్య
- ఇంగ్లిష్ మీడియంలో సీబీఎస్ సిలబస్
- జాతీయస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే అవకాశం
- ప్రత్యేక మౌలిక సదుపాయాలు
- యూనిఫాం, విద్యాసామగ్రి , ఉపకార వేతనాలు, బాలికలకు ప్రత్యేక హాస్టల్

జిల్లాలో సీట్లు	80
గతేడాది దరఖాస్తులు	3,973
ఈ ఏడాది దరఖాస్తులు	6,402
పరీక్షా కేంద్రాలు	29
ప్రవేశ పరీక్ష	ఫిబ్రవరి 10

గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యం

నవోదయలో ప్రవేశాలకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన చిన్నారులకు అధిక ప్రాధాన్యమిస్తారు. ఇందుకుగాను గ్రామీణ విద్యార్థులకు 75 శాతం సీట్లు, పట్టణ ప్రాంత విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయిస్తున్నారు. మొత్తంగా 15 శాతం ఎస్సీలకు, 7.5 శాతం ఎస్టీలకు, ప్రత్యేక అవసరాల పిల్లలకు 3 శాతం, విద్యార్థినులకు 1/3 రిజర్వేషన్ ఉంది.

కష్టపడి చదువుతున్నా..



ఈ ఏడాది నవోదయ ప్రవేశ పరీక్ష రాసేందుకు కష్టపడి చదువుతున్నా. ఎలాగైనా సీటు సాధిస్తాను. ఉపాధ్యాయుల శిక్షణ బాగుంది.

– ఎం.దుర్గా అంజలి, ఎంపీపీ స్కూల్, అమ్మపాలెం

సీటు సాధిస్తా..



నవోదయలో తప్పనిసరిగా సీటు సాధిస్తా. పోటీ గట్టిగా ఉంటుందట. ఆ స్థాయిలోనే ప్రిపేర్ అవుతున్నా. ఉపాధ్యాయుల ప్రోత్సాహం బాగుంది.

– బి.దానిబాబు, ఎంపీపీ స్కూల్, అమ్మపాలెం

పారిజాతగిరి హుండీ ఆదాయం లెక్కింపు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరిలో హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఏలూరు డివిజన్ తనిఖీ అధికారి కోటిపల్లి వెంకట అనురాధ ఆధ్వర్యంలో హుండీలను తెరిచారు. 88 రోజులకు రూ.9,16,342 ఆదాయం లభించినట్టు ఈఓ ఎంఎస్ఎస్ సంగమేశ్వరశర్మ తెలిపారు. లెక్కింపులో జంగారెడ్డిగూడెం త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులు, ఆలయ చైర్మన్ బిక్కిన సత్యనారాయణ, సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సైనిక అవసరాలకు ఎల్‌యూ హెలికాప్టర్లు

హెచ్ఏఎల్ చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు



భీమవరం ఎస్ఆర్‌కేఆర్‌లో హెచ్ఏఎల్ చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావును సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉండే జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో సైనిక అవసరాలు తీర్చడానికి అధునాతనమైన లైట్ యుటిలిటీ (ఎల్‌యూ) హెలికాప్టర్లు దోహదపడుతున్నాయని బెంగళూరు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) చీఫ్ మేనేజర్ దున్న శ్రీనివాసరావు అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే ట్రాన్స్ 2కే18 జాతీయస్థాయి విద్యార్థి సింపోజియాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. పౌరసేవల కోసం అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లను త్వరలో హెచ్ఏఎల్ అందించనుందని చెప్పారు. ఇవి అత్యవసర సమయాల్లో రక్షణశాఖకు బాగా ఉపకరిస్తాయన్నారు. అబ్దుల్‌కలాం వంటి శాస్త్రవేత్తలను యువ ఇంజినీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశంలో మేకిన్ ఇండియా నినాదాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.

నైపుణ్యాలతోనే ఉద్యోగాలు

ఈసీఈ విభాగాధిపతి పీవీ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.పార్థసారథివర్మ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయిలోనే నైపుణ్యాలు సాధిస్తేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కళాశాల డైరెక్టర్ సాగి విఠల్ రంగరాజు సింపోజియం ప్రొసీడింగ్స్ సీడీని ఆవిష్కరించారు. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థి, హెచ్ఏఎల్ చీఫ్ మేనేజర్ దున్న శ్రీనివాసరావును సత్కరించారు. ప్రొఫెసర్ డీవీఆర్ మోహన్, జీవీ పద్మరావు, రాజశేఖర్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్యామలకు రాష్ట్రస్థాయి పురస్కారం

ఏలూరు (ఆర్ఆర్ పేట): ఏలూరు కోటదిబ్బలోని భవిత (ప్రత్యేక అవసరాల పిల్లలు) కేంద్రంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎస్.శ్యామల సేవలకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి పురస్కారం వరించింది. విశాఖ ఆంధ్రా వర్సిటీ ప్రాంగణంలో రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆమె సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి పురస్కారం అందుకున్నారు. అవార్డు నిమిత్తం ఆమెకు రూ.10 వేలు నగదు, ట్యాబ్, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. గురువారం ఆమె ఏలూరు సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి వి.బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన శ్యామలను బ్రహ్మానందరెడ్డి అభినందించారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త షేక్ మీర్జాలి సాహెబ్, అసిస్టెంట్ సహిత విద్య సమన్వయకర్త ఉమావీరభద్రరావు పాల్గొన్నారు.



మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డు తీసుకుంటున్న ఏలూరు భవిత కేంద్రం ఉపాధ్యాయిని శ్యామల

పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఫీఉల్లా బేగ్



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఫీఉల్లా బేగ్

ఏలూరు (సెంట్రల్): 2019 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పనులను పూర్తిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఫీఉల్లా బేగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో రాష్ట్రానికి ఎటువంటి ఆర్థికభారం లేకుండా కేంద్రమే పూర్తిచేయాలని, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని, ప్రాజెక్ట్ పనుల్లో నాణ్యత పాటించాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ సాధనకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 7 నుంచి జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభం అవుతుందని 10న పోలవరం ప్రాజెక్ట్ వద్ద ముగుస్తుందని, అనంతరం అక్కడ మౌన దీక్ష చేపడతామని చెప్పారు. పాదయాత్రలో కాంగ్రెస్ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఎస్ఎస్‌సీ పరీక్ష ఫీజుకు నేటితో గడువు పూర్తి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించడానికి శుక్రవారంతో గడువు ముగుస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థుల ఫీజులు చెల్లించకుంటే పరిశీలించుకుని రూ.500 అపరాధ రుసుంతో ట్రెజరీ కార్యాలయంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం విద్యార్థుల నామినల్ రోల్స్‌ను తన కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.

సీఆర్ఆర్‌లో బ్రెయిలీ జయంతి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : స్థానిక సీఆర్ రెడ్డి కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–1, దివ్యాంగుల ప్రత్యేక శాఖ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సర్ లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సెట్‌వెల్ మేనేజర్ కోట సూర్యప్రభాకర్ మాట్లాడుతూ సెట్‌వెల్ ఆధ్వర్యంలో యువతకు అందిస్తున్న అవకాశాల గురించి వివరించారు. డిగ్రీ ముగించుకుని సమాజంలో అడుగుపెట్టనున్న యువతకు ప్రభుత్వపరంగా పలు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్ యూఎస్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తమ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ సెల్ ఏర్పాటుచేసిందన్నారు. ప్రిన్సిపాల్ ఎన్‌వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ శారీరకంగా వైకల్యం గలవారిని కించపరచకుండా దివ్యాంగులను గౌరవించాలని కోరారు. అధ్యాపకులు వీ సోములు, బీవీఆర్‌డీ ఫణి కుమార్, ఈ.ఎలేజా రాజు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ప్రమోషనల్ ఆఫర్

ఏలూరు (వన్‌టౌన్): బీఎస్ఎన్ఎల్ ప్రమోషనల్ ఆఫర్‌గా ప్రీపెయిడ్ సెల్ టాపప్‌పై ఫుల్ టాక్‌టైమ్ ఇస్తున్నట్టు బీఎస్ఎన్ఎల్ జిల్లా జనరల్ మేనేజర్ కేఎస్ వరప్రసాద్ తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ రూ. 110 టాపప్, రీచార్జి కూపన్లపై ఫుల్ టాక్‌టైమ్ పొందవచ్చన్నారు. ఈ ఆఫర్ వచ్చేనెల 3వ తేదీ వరకూ ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాలకు కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు.

రమణరాజుకు ప్రభుత్వ సత్కారం



రాష్ట్ర మంత్రి సునీత చేతుల మీదుగా సత్కారం పొందుతున్న డాక్టర్ రమణరాజు

భీమవరం: అంధులు, మానసిక వికలాంగులకు విశేష సేవలందిస్తున్న భీమవరం పట్టణానికి చెందిన డాక్టర్ యూవీ రమణరాజును బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఘనంగా సత్కరించింది. విజయవాడ మాకినేని బసవపున్నయ్య హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పరిటాల సునీత, మానసిక వికలాంగుల సంక్షేమశాఖ కమిషనర్ చక్రవర్తి డాక్టర్ రమణరాజును దుశ్శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందించారు.





ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్య

నవ వసంతం





అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నిం



పెద్దూరులో జననేతతో కలిసి నడుస్తున్న ముస్లి





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతక వచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారం లోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసు కుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియో జకవర్గంలో కొనసాగింది.

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత



• నీవెంటే

...ం



• కోలాహలం

పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

P r a j a S a n k a l p a Y a a t r a



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచే స్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికు న్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపి స్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. *– బి.కొత్తకోట*

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దిన సరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేత నాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండ నిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం

టీడీపీవన్నీ బూటకపు హామీలు

రచ్చబండలో యర్రంపేట వాసుల ఆవేదన



యర్రంపేట రచ్చబండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

కొయ్యలగూడెం: రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి గత జన్మభూమిలో యర్రంపేట, ఆరిపాటి రోడ్డు అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కాలేదని, హామీ ఇచ్చిన తరువాత మూడో దఫా జన్మభూమి నిర్వహిస్తున్నారని యర్రంపేట గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి యర్రంపేట గ్రామంలో గ్రామ కన్వీనర్ విగ్గిన రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. పంచాయతీ పరిధిలోని ఆరిపాటి, కుంతలగూడెం, గంగన్నగూడెం, తిమ్మనకుంట గ్రామాలు రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ప్రధాన రోడ్ల మార్గాలు వర్షాకాలంలో జలమయంగా మారుతున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ రుణమాఫీ అమలు కాకపోగా బ్యాంకుల నుంచి అసలుతో సహా వడ్డీలు కట్టాలంటూ నోటీలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాలన వచ్చిన వెంటనే శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, ఎంపీటీసీ విగ్గిన వెంకట నాగలక్ష్మి, కంఠమణి సుబ్బారావు, విద్యార్థి విభాగం నాయకులు సీహెచ్ కిషోర్, సీహెచ్ సూరిబాబు, పి.పోసిబాబు, ఆకుల లక్ష్మణరావు, జి.అంజిబాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దోపిడీ పాలన

వైఎస్సార్ సీపీ తణుకు నియోజకవర్గ కన్వీనర్ కారుమూరి

అత్తిలి:

ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, రాష్ట్రంలో దోపిడీ పాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ తణుకు నియోజకవర్గ కన్వీనర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. అత్తిలి మండలం తిరుపతిపురం శివారు శివపురం గ్రామంలో గురువారం రాత్రి రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా



శివపురం రచ్చబండలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ తణుకు నియోజకవర్గ కన్వీనర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు

అమలు చేయలేదని, దీంతో రైతులు, మహిళలు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అన్నివర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పథకాన్ని ప్రకటించారన్నారు. రాజన్న పథకాల అమలు జగన్‌తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు.

జగన్‌ను విమర్శించే అర్హత ఎమ్మెల్యే రాధాకృష్ణకు లేదన్నారు. తమ హయాంలో జూనియర్ కళాశాలకు శంకుస్థాపన చేశామని, ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు కళాశాల భవనాన్ని నిర్మించకపోవడం దారుణమని అన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మద్దాల నాగేశ్వరరావు, మండల గౌరవ అధ్యక్షుడు బుద్ధరాతి భరణీ ప్రసాద్, అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెన్మెత్స రామరాజు, అత్తిలి టౌన్ అధ్యక్షుడు ఆకుల చినబాబు, నాయకులు గారపాటి నాగరాజు, ఆకుల బులి నాగేశ్వరావు, నిల్లా బాలవీరయ్య, శలా రామ లింగేశ్వరరావు, తాళ్ల కోట బసవ మల్లయ్య, విశ్వనాథం వెంకన్న, వాసా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దేవాదాయశాఖను మంత్రి భ్రష్టు పట్టించారు

వైఎస్సార్ సీపీ గూడెం నియోజకవర్గ కన్వీనర్ 'కొట్టు'

తాడేపల్లిగూడె:

గత ఏడాది డిసెంబర్ 26న విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో క్షుద్ర పూజలు జరిగాయని ఆధారాలతో సహా వెల్లడైతే.. అలాంటిదేమీ లేదని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సమర్థించడాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టు సత్యనారాయణ దుయ్యబట్టారు. గురువారం స్థానికంగా ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. క్షుద్రపూజలు జరిగాయని కొంతమంది ఆలయ అధికారులే చెబుతుంటే.. ఆ పూజలు అలా ఉండవని.. క్షుద్రపూజలలో ఆరితేరినట్టుగా మంత్రి మాట్లాడుతున్నారని కొట్టు అన్నారు. నిజంగానే మంత్రికి ఈ పూజలలో అనుభవం ఉందని అన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ గూడెం నియోజకవర్గ కన్వీనర్ కొట్టు సత్యనారాయణ

ఇటువంటి క్షుద్ర పూజలు బెడిసికొట్టడం వల్లే విజయవాడ లాంచీ ప్రమాదంలో 21 మంది చనిపోయారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలను వంచించి యువరాజుకు పట్టాభిషేకం చేయాలని పచ్చనేతలు క్షుద్రపూజలకు తెగబడుతున్నారని ఆరోపించారు. విజయవాడలో సాక్షాత్తు శక్తి స్వరూపిణి అమ్మవారిని శంకరాచార్యులు ప్రతిష్ఠించారన్నారు. అంతట ప్రాశస్త్యన్ని కలిగిన అమ్మవారి ఉగ్రరూపాన్ని ప్రేరేపించి ఏ సంహారం చేసి లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారని కొట్టు ప్రశ్నించారు. ఈ విషయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని, దేవాదాయ శాఖ మంత్రి పూర్తిగా బాధ్యత వహించి, జరిగిన తప్పును ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే దేవుడంటే భయంలేకుండా దేవాదాయశాఖలో చెప్పలేనంత అవినీతి జరుగుతోందన్నారు. శ్రీకాళహస్తి భూములకు సంబంధించి, రాయలసీమ ఆలయాలలో, విశాఖ భూముల వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డారన్నారు.

మంత్రి వీరందరికీ కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. లైంగిక వేధింపుల కేసులో చిక్కుకున్న గజల్స్ శ్రీనివాసును మంత్రి వెనకేసుకురావడం సిగ్గుచేటన్నారు. బీజేపీ ప్రభుత్వం తనకు గవర్నర్ గిరి కట్టబెట్టబోతోందని గజల్స్ శ్రీనివాసు మహిళలపై అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ మంత్రి నాలుగేళ్ల అవకతవకలపై సీఎం దర్యాప్తు చేయిస్తే అవినీతి బయట పడుతుందన్నారు.

సీఎం చంద్రబాబు సిగ్గుపడాలి

వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు



పెనుగొండలో నవరత్నాల కరపత్రాలను అందిస్తున్న కవురు శ్రీనివాస్

పెనుగొండ: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక విఫలమైన చంద్రబాబు రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడగడానికి సిగ్గు పడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ విమర్శించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తోన్న ప్రజాసంకల్పయాత్రకు మద్దతుగా పెనుగొండ బస్టాండ్ సెంటర్, చింతగింజలవారి వీధుల్లో గురువారం గడపగడపకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, రచ్చబండ, పల్లెనిద్ర నిర్వహించారు. టీడీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కరువైందన్నారు. ప్రతి పేదవాడి సంక్షేమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ జగన్‌కు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల కన్వీనర్ దంపనబోయిన బాబూరావు, మండల ఉపాధ్యక్షుడు పేరిచర్ల నాగశ్రీను, పెనుగొండ పట్టణ కన్వీనర్ తిరుపతి పెదకాపు, యువజన విభాగం మండల కన్వీనర్ కొనుకు శ్రీనివాసరావు, ఇలపర్రు అధ్యక్షుడు వేండ్ర వెంకటేశ్వర్లు, నాయకులు నౌడు దుర్గారావు, ఆగిశెట్టి చంటి, పూతినీడి వెంకటేశ్వరరావు, కందికట్ల మదన్‌మోహనరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి : వైఎస్సార్ టీఎఫ్

ఏలూరు(ఆర్ఆర్‌పేట) : 2017వ సంవత్సరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల్లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఇప్పటి వరకూ రిలీవర్లు లేక బదిలీ చేయలేదని, వెంటనే వారిని రిలీవ్ చేయాలని వైఎస్సార్ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం సుధీర్ డీఈఓ సీవీ రేణుకకు విజ్ఞప్తి చేశారు. గురువారం డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘ డైరీని రేణుక ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీకి చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు పి.సాంబశివరావు, జి.ఉమా మహేశ్వరరావు, ఎస్‌కే జిలాని, టి.అన్నాజీరావు, కె.రామ మరియదాసు, డి.రామ్మోహనరావు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో గుక్కెడు నీళ్లు కరువు

వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్

కాళ్ల: నియోజకవర్గ ప్రజలకు టీడీపీ నాయకులు సురక్షితమైన తాగునీరు కూడా అందించలేకపోతున్నారని వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్ నర్సింహరాజు ఆరోపించారు. ఆనందపురం గ్రామంలో గురువారం రచ్చబండ, పల్లె నిద్ర, గడపగడపకు వైఎస్సార్ సీపీ నిర్వహించారు.



ప్రజలకు నవరత్నాల ప్రచార కరపత్రాలను అందిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానిక నాయకులకు వివరించారు. గ్రామంలో తాగునీటి కొరత ఉందని, విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, రహదారులు బాగోలేదని ప్రజలు తెలిపారు. పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే 9 ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ సురక్షితమైన తాగునీరు అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఏ గ్రామం వెళ్లినా పసర్లుబారిన నీటినే ప్రజలు చూపిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ఎగువ భాగం నుంచి పైపులైన్లు ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి సురక్షిత నీరు అందించేలా పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతామన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే 25 లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేస్తారన్నారు. అలాగే జాబు రావాలంటే బాబు పోవాలని నేడు యువత ఆకాంక్షిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యేను గెలిపించారు తనకు ఒక్క సారి అవకాశం ఇవ్వమని అభ్యర్థించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు నవరత్నాల పథకాలను వివరించారు. పార్టీ కాళ్ల, ఉండి మండల కన్వీనర్లు యిర్రింకి వీర్రాఘవులు, గులిపల్లి అచ్చారావు, నాయకులు, చింతలపాటి పండురాజు, కొలుకులూరి సుబ్బరాజు, బి.చంద్రం, గాంధీనగరం గోపాలకృష్ణ, సుబ్బారావు, దుర్గారావు, తాతయ్య, తిరుమాని పల్లాలు పాల్గొన్నారు.

ఎంత డబ్బు కట్టినా బ్యాంకు అప్పు తీరదే!

రచ్చబండ కార్యక్రమంలో డ్వాక్రా మహిళల ఆవేదన

దేవరపల్లి: ఎన్ని డబ్బులు కట్టినా బ్యాంకు అప్పు తీరడంలేదని డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దేవరపల్లి మండలం గౌరీపట్నంలోని బాబూ జగ్జీవన్‌రామ్ సెంటర్లో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలను మొరపెట్టుకున్నారు. నాలుగేళ్లుగా వాయిదాల సొమ్ము కడుతున్నామని అయినా బ్యాంకు అప్పు తీరడంలేదని మహిళలు వాపోయారు. చంద్రబాబు వల్ల రుణాలు రద్దు కాకపోగా వడ్డీలకు వడ్డీలు కట్టవలసి వస్తోందని వాపోయారు. ఇంకా పింఛన్లు, ఉపాధి వేతనాలు, తాగునీటి సమస్య, రహదారుల దుస్థితి సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. తలారి వెంకట్రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి ప్రతి ఒక్కరూ నవరత్నాలను అందుకోవాలన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతాయన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కూచిపూడి సతీష్, నాయకులు గుత్తికొండ అచ్యుతరావు, కొటారు సుబ్బారావు, పిచ్చుకల సూరిబాబు, ఎ.సత్తిరాజు, గెడా గంగరాజు, చిప్పాని కుమార్, ముప్పిడి ప్రశాంత్‌కుమార్, తిప్పాని ప్రసాద్, రాచర్ల రాంబాబు, పొలుగుమాటి బాబి, కొమ్మర రవిబాబు, కొమ్మర నాగేశ్వరరావు, నేలపూడి ప్రసాద్, కుండా వినాయక్ విజయ్, కుండా వెంకటేశ్వరరావు, ఆండ్రు నాని, కొండపల్లి రాంబాబు, ఆండ్రు నాగేశ్వరరావు, నాగు. రత్నకుమార్, మహిళలు పాల్గొన్నారు.



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి వెంకట్రావు

స్వచ్ఛత వైపు పరుగులు

• ర్యాంకుల సాధనకు పట్టణాలు కసరత్తు • త్వరలో రానున్న క్యూసీఐ బృందం

విద్యార్థులకే కాదు పట్టణ పాలకులకు ఇది పరీక్షాకాలం. తమ పాలనలో 'స్వచ్ఛత' ఎంత ఉందో నిరూపించుకోవాల్సిన సమయం. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత నాణ్యతా మండలి(క్యూసీఐ)స్వచ్ఛ సర్వేక్షణ్ పేరిట ఏటా దేశంలోని పట్టణాలను పరిశీలించి 2,000 మార్కులకు గాను లభించిన మార్కుల ఆధారంగా ర్యాంకులు ఇస్తుంది. ఈ ఏడాదికి ఇచ్చే ర్యాంకుల కోసం నేడు మన జిల్లాలోని పట్టణ పాలకులు కూడా పోటీ పడుతున్నారు. ఎన్నడూ లేనంతగా 100% 'చెత్త'శుద్ధితో పరుగులు పెడుతున్నారు. కొద్దిరోజుల్లో రానున్న క్యూసీఐ బృందానికి స్వాగతం పలికేందుకు పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ఆ వివరాలు ఇలా..

– భీమవరం టౌన్



స్వచ్ఛ సర్వేక్షణ్–2017 పేరిట 2,000 మార్కులకు గాను ఇచ్చిన ర్యాంకింగ్స్‌లో ఏలూరు నగరపాలక సంస్థ, భీమవరం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి జిల్లా పరువు నిలిపాయి. దేశవ్యాప్తంగా 434 నగరాలు, పట్టణాల్లో పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన, ఇంటింటా చెత్త సేకరణ తదితర అంశాలపై స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహిస్తారు. ఈ ఏడాది క్యూసీఐ ప్రతినిధులు జనవరి నుంచి మార్చిలోపు జిల్లాలోని పట్టణాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేస్తారు. స్వచ్ఛసర్వేక్షణ్‌లో అంశాల వారీగా పరిశీలించడమే కాకుండా ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యతనిస్తారు.

2017లో జిల్లాకు వచ్చిన ర్యాంకులు

ఏలూరు నగరపాలక సంస్థ 2 వేల మార్కులకుగాను 1,283 మార్కులతో 82వ ర్యాంకు సాధించింది. భీమవరం మున్సిపాలిటీ 1,279 మార్కులతో 87వ ర్యాంకు పొందింది. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ 1,250 మార్కులతో 97వ ర్యాంకు అందుకుంది. రాష్ట్రస్థాయిలో ఏలూరు నగరపాలక సంస్థ 13వ ర్యాంకు, భీమవరం 14వ ర్యాంకు, తాడేపల్లిగూడెం 16వ ర్యాంకు సాధించాయి. ప్రస్తుతం పై ర్యాంకులను మరింత మెరుగుపరచుకునేందుకు మున్సిపాలిటీలు కృషి చేస్తున్నాయి.

చెత్తే ప్రధాన అడ్డంకి

పట్టణాల్లో చెత్త సమస్య తీవ్రంగా ఉంది. డంపింగ్‌యార్డులు లేకపోవడం, ఉన్నా నిర్వహణ కొరవడి సమస్యగా మారింది. ఏలూరులో రోజుకు 80 మెట్రిక్ టన్నులు, భీమవరంలో 82, జంగారెడ్డిగూడెంలో 10, తాడేపల్లిగూడెంలో 80, కొవ్వూరులో 20, నిడదవోలులో 22, తణుకులో 50, పాలకొల్లులో 30, నర్సాపురంలో 32 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. తాడేపల్లిగూడెంలో సుమారు 20 ఎకరాల్లో రూ.75 కోట్లతో 5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంగల ప్లాంటు నిర్మించేందుకు చేసిన ప్రతిపాదన ఆచరణ రూపం దాల్చలేదు. ఈ ప్రాజెక్ట్ అమలైతే పట్టణాల నుంచి చెత్త అక్కడికి తరలించే అవకాశం ఉండేది.

మొత్తం 2,000 మార్కులు

భారత నాణ్యతా మండలి(క్యూసీఐ) స్వచ్ఛ సర్వేక్షణ్ పట్టణాలను పరిశీలించి 2,000 మార్కులకు గాను లభించిన మా ర్కుల ఆధారంగా ర్యాంకులు ఇస్తుంది. ఇంటింటా చెత్త సేకరణకు 400 మార్కులు, బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనకు 400 మార్కులు, సుందరీకరణకు 300 మార్కులు, పురసేవలకు –200 మార్కులు, పన్నుల వసూళ్లకు 300 మార్కులు, ప్రజల భాగస్వామ్యానికి 400 మార్కులు కేటాయిస్తుంది.

అత్యుత్తమ ర్యాంకు సాధన ధ్యేయం



స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించేందుకు కౌన్సిల్, ప్రజల సహకారంతో కృషి చేస్తున్నాం. గతేడాది జాతీయస్థాయిలో 87వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 14వ ర్యాంకు భీమవరం సాధించింది. కంపోస్టుయార్డు లేకపోవడం వల్ల మార్కులు తగ్గాయి. అయితే ఈ ఏడాది చెత్తను ఎక్కడా రోడ్లపై ఉండనివ్వకుండా నూరుశాతం పరిశుభ్రతకు కృషి చేస్తున్నాం. మంచి ర్యాంకు సాధిస్తాం.

–సీహెచ్ నాగ నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్, భీమవరం

ఆర్టీసీ కార్మికుల ధర్నా



ఏలూరు ఆర్టీసీ డిపో వద్ద కార్మికుల ధర్నా

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మోటారు వాహన చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు ధర్నా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ధర్నా గురువారం జరిగిన ఈ ధర్నాలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ సుందరయ్య మాట్లాడుతూ మోటారు వాహన చట్ట సవరణ బిల్లు రెండు రోజుల్లో పార్లమెంటులో ఆమోదానికి పెట్టనున్నట్లు తెలుస్తోందన్నారు. ఈ బిల్లు అమలులోకి వస్తే ప్రమాదాలు తగ్గుతాయని కేంద్రం ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ బిల్లులో ఆర్టీసీకి ఉన్న ప్రత్యేక సదుపాయాలు, హక్కులను రద్దు చేసే ప్రతిపాదనలు ఉన్నాయని, ఆర్టీసీలను నాశనం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు పెరుగుతాయే గాని ఎలా తగ్గుతాయని ప్రశ్నించారు. ఊబర్, ఓలా వంటి సంస్థల చేతుల్లోకి ప్రజా రవాణా వెళ్లిపోయిన తరువాత ప్రమాదాలు మరింత పెరుగుతాయని, రవాణా చార్జీలు అనేక రెట్లు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రీజనల్ కార్యదర్శి టీపీఆర్ దొర మాట్లాడుతూ ప్రజలను మరింత కష్టాలు పాలుచేసే వినాశకరబిల్లును ఆమోదించవద్దని డిమాండ్ చేశారు. రీజనల్ కోశాధికారి ఎం.అరుణకుమారి మాట్లాడుతూ ప్రమాదాల నివారణ పేరుతో డ్రైవర్లపై శిక్షలు పెంచే ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయని, ప్రమాదాలు తగ్గించాలని, నిజంగా ప్రభుత్వాలు కోరుకుంటే ఆర్టీసీలను బలోపేతం చేయడమే శాస్త్రీయ పరిష్కారమన్నారు. యూనియన్ నాయకులు బి.జయరాజు, వీవీ రమణ, సీహెచ్ శ్రీనివాస్, టీఎస్‌వీ ప్రసాద్, సీహెచ్.ప్రసాద్, యు.ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

భళా.. మోహినీ భస్మాసుర నృత్యరూపకం



ఏలూరు(ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావుపేట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సాయంత్రం 5 గంటలకు నృత్య చూడామణి నాగమణి బుద్దదేవ్, ఆమె శిష్యులు ప్రదర్శించిన మోహినీ భస్మాసుర నృత్య రూపకం ఔరా అనిపించింది. అనంతరం నగరానికి చెందిన పోకూరి వైష్ణవి ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు వీనుల విందు చేశాయి. రాత్రి 7 గంటల నుంచి శ్రీనివాస మంగాపురానికి చెందిన శ్రీ స్వస్వరూపానంద స్వామి భగవద్గీత 16వ అధ్యాయంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఆలయ అర్చకులు ఇల్లెందుల శ్రీనివాసాచార్యులు, కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బీహెచ్‌వీఎస్ఎన్ కిషోర్ కుమార్ పర్యవేక్షించారు.

గాదిరాజు సుబ్బరాజుకు పితృవియోగం



గాదిరాజు గోపాలకృష్ణంరాజు(ఫైల్)

నిడమర్రు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు(పెదబాబు) తండ్రి, మాజీ సర్పంచ్ గోపాలకృష్ణంరాజు (71) గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్‌లో బుధవారం రాత్రి 8.30 గంటలకు గుండెపోటు మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు భౌతికకాయాన్ని వారి స్వగ్రామ మందలపర్రుకు తీసుకువచ్చి గురువారం దహన సంస్కారాలు పూర్తిచేశారు. గోపాలకృష్ణంరాజు 9 సంవత్సరాల పాటు మందలపర్రు సర్పంచ్‌గా సేవలందించారు. గుణపర్రు, మందలపర్రు గ్రామాల అభివృద్ధిలో ఆయన సహకారం ఉండేదని గ్రామ పెద్దలు తెలిపారు. గోపాల కృష్ణంరాజు పెద్దకొడుకు వెంకట సుబ్బరాజు భీమవరం కౌన్సిలర్‌గా, ఎంపీటీసీగా, చినకొడుకు సుదర్శన వర్మ మందలపర్రు సర్పంచ్‌గా గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. పలువురు గోపాలకృష్ణంరాజు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. వీరిలో స్థానిక ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ పుప్పాల వాసుబాబు, మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందరం, వైసీపీ రాష్ట్ర నాయకులు కొయ్యే మోషేన్‌రాజు, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు పసల అచ్యుతం, పోలిశెట్టి రమేష్, మాజీ ఎంపీపీ అంబళ్ల వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నౌడు అచ్యుత రామారావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, వైస్ ఎంపీపీ తమ్మినీడు నక్షత్రం, సర్పంచ్ పొత్తూరి సుధ సూరిబాబు, ఉప సర్పంచ్ సుబ్బయ్య ఉన్నారు.

8న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖరారు

ఏలూరు (మెట్రో): ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన ఖరారైంది. సోమవారం ఉదయం 10.45 గంటలకు ఆయన పోలవరం హెలీప్యాడ్‌కు చేరుకుని మధ్యాహ్నం 1 గంటల వరకూ పోలవరం ప్రాజెక్టు పనుల ప్రగతి తీరును పరిశీలించి అధికారులతో సమీక్షిస్తారు. తిరిగి మధ్యాహ్నం 1.15 గంటలకు పోలవరం హెలీప్యాడ్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు తాళ్లపూడి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ తాళ్లపూడిలో నిర్వహించే జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి సాయంత్రం 4.45 గంటలకు తాళ్లపూడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు అమరావతి సచివాలయం చేరుకుంటారు.

నేడు మంత్రి లోకేష్ పర్యటన

ఏలూరు (మెట్రో): రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు పోడూరు మండలం జిన్నూరు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు యలమంచిలి మండలం అడవిపాలెంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.45 గంటలకు యలమంచిలి మండలం శిరగాలపల్లి వద్ద ఆర్అండ్‌బీ రోడ్డును ప్రారంభిస్తారు. 2.15 గంటలకు పాలకొల్లులో జరిగే జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. 3.45 గంటలకు నరసాపురంలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటును ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు తూర్పుగోదావరి జిల్లా బయలుదేరి వెళతారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాష్ట్రంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 2004 సెప్టెంబర్ నుంచి అమలు చేస్తోన్న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఎస్‌వీ ప్రసాదరావు, బీఏ సాల్మన్‌రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 9న తాలూకా కేంద్రాల వద్ద పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పాఠశాల విద్యాశాఖ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తోన్న 80 వేల మంది మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళా టీచర్లకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగినులకు అమలు చేస్తోన్న రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్‌ను మంజూరు చేయాలని, పాఠశాలల్లో ప్రత్యేక స్టాఫ్ రూంలు ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లు చేశారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆచంట డైరీ

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి

పెనుమంట్ర : పెనుమంట్ర మండలంలో జన్మభూమి గ్రామ సభలు నాలుగు గ్రామాల్లో జరుగుతాయని ఎంపీడీఓ బి.రాంప్రసాద్, తహసీల్దార్ పి.వెంకట్రావు తెలిపారు. నత్తా రామేశ్వరం, మాముడూరు, పొలమూరు, గరువు గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు. మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొంటారని చెప్పారు. కావున అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కోడి పందేలు వేస్తే కఠిన చర్యలు



వడలిలో అవగాహన సదస్సు

పెనుగొండ: హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం కోడి పందేలు వేస్తే కఠిన చర్యలు తప్పవని పెనుగొండ ఎస్సై బీవై కిరణ్ కుమార్ హెచ్చరించారు. గురువారం వడలి పంచాయతీ వద్ద కోడి పందేలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కోడి పందేలు వేయడం కాని, స్థలాలు ఇవ్వడం గాని చేస్తే నేరమన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పీతల మంజుల రామకృష్ణ, తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు గణపతినీడి వెంకట రామారావు బుల్లియ్య, గ్రామ కార్యదర్శి సత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస దీపోత్సవం

పెనుగొండ: ధనుర్మాసం సందర్భంగా సిద్ధాంతంలోని విజయ గోపాలస్వామి ఆలయంలో దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి సహస్ర నామార్చన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శంఖు చక్ర, స్వామి వారి నామాలను రంగులతో అద్ది దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామాచార్యులు, పెద్దింటి శేషాచార్యులు, కార్యనిర్వహణాధికారి చిట్టూడి నాగ మునేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పలపాటి కాంతారావు, కుడుపూడి సూర్యనారాయణ, దాసిరెడ్డి, సత్యనారాయణ, బడేటి గణేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విజయగోపాల స్వామి ఆలయంలో దీపాలంకరణలో శంఖు చక్రాలు

కబడ్డీ విన్నర్స్ వడలి హైస్కూల్



జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వడలి విద్యార్థులు

పెనుగొండ: రాష్ట్ర యువజన సర్వీసుల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించి క్రీడా పోటీల్లో వడలి హైస్కూల్ విద్యార్థులు కబడ్డీలో ప్రథమ స్థానం సాధించారని హెచ్ఎం బొడ్డు వెంకటేశ్వరరావు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని, సీనియర్స్ విభాగంలో కూడా ప్రథమ స్థానం పొందారని తెలిపారు. రెండు జట్లకు జిల్లా కలెక్టరు కె.భాస్కర్ చేతుల మీదుగా పతకాలు, ప్రశంసా పత్రాలు, ట్రోపీలు అందుకొన్నారన్నారు. విజయం సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

దండగ సభలు

- కమిటీల పేరుతో ప్రజాస్వామం ఖూనీ
- వైఎస్సార్ సీపీ కన్వీనర్ కవురు శ్రీనివాసు విమర్శ



మాట్లాడుతున్న కవురు శ్రీనివాసు

పెనుమంట్ర:

ప్రజా సమస్యలు ఆలకించకుండా అధికార పార్టీ నేతల దర్పం కోసం సాగుతున్న జన్మభూమి గ్రామ సభలు శుద్ధ దండగని ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కవురు శ్రీనివాసు విమర్శించారు. మార్టేరులో పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న సభల వల్ల ప్రజా ప్రయోజనం శూన్యమన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో జరుగుతున్న గ్రామ సభలు టీడీపీ నేతల సొంత డబ్బా కొట్టుకోవడానికే సరిపోతోందన్నారు. ప్రజలకు, ప్రతిపక్షాలకు కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా నేతలంతా ఒకరి గురించి మరొకరు గొప్పలు చెప్పుకుంటూ ప్రజల సమయాన్ని వృథా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదులను సైతం పరిష్కరించలేని అధికార గణం తీరును, వారిని వెనకేసుకొస్తున్న నేతల బాగోతాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజల నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులను కాదని జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని శ్రీనివాసు విమర్శించారు. ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సుంకర సీతారామ్ మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గంలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతి వెనుక తెలుగుదేశం నేతల హస్తముందని ధ్వజమెత్తారు. లక్షలాది రూపాయల స్కాంను చిత్తశుద్ధితో విచారణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వేణుబాబు పార్టీ నేతలు కర్రి సురేష్‌రెడ్డి, బొక్కా దాసు, తమనంపూడి అయ్యప్పరెడ్డి, షేక్ సాహెబ్, కోనాల గంగాధరరెడ్డి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, కడలి రవి, వడ్లపాటి అంబేద్కర్, చెర్ల సుధాకర్, వీరవల్లి స్వామి, మండల ఎస్సీ, బీసీసెల్ అధ్యక్షులు బుర్రా రవికుమార్, దొంగ దుర్గాప్రసాద్, గుడాల సుబ్బారావు, దొంగ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం

యూటీఎఫ్ నాయకులు



జిన్నూరులో క్యాజువల్ లీవు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జేవీ రమణి, ఎంవీ రాజశేఖర్

పోడూరు: సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయకపోతే యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జేవీ రమణ, ఎంవీ రాజశేఖర్ పేర్కొన్నారు. జిన్నూరులో గురువారం యూటీఎఫ్ ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణ, రాజశేఖర్ మాట్లాడుతూ ఎంఈఓ కార్యాలయంలో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆదివారం పాలకొల్లులో జరిగే యూటీఎఫ్ నేత ఎస్ఆర్ పోలిశెట్టి వర్ధంతిని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని, 9న సీపీఎస్ రద్దు కోరుతూ పాత తాలూకా కేంద్రాల వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తుల శ్యామ్ ప్రచురించిన ఉపాధ్యాయుల క్యాజువల్ లీవు పుస్తకాలను యూటీఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. శ్యామ్‌ను నాయకులు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏకేవీ రామభద్రం, భూపతిరాజు సత్యనారాయణ రాజు, ఆర్.గోవిందు, సీహెచ్.చిట్టిబుల్లెమ్మ, డి.క్షేమమూర్తి, తాళాబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

పెనుగొండ: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన రహదారుల నాణ్యతను విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. పెనుగొండలో ఇటీవల నిర్మించిన ఏడు రహదారులను పరిశీలించి, శాంపిల్స్ తీసుకున్నారు. కార్యక్రమంలో డీఈ నాగవర్మ రాజు ఆధ్వర్యంలో ఏఈలు రామరాజు, సుబ్బరాజు, సీహెచ్ మణికుమార్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంతో కాలుష్య రహిత సమాజం

ఆచంట: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరుతూ ఆచంటకు చెందిన ఎంవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు గురువారం ఆచంటలో ర్యాలీ నిర్వహించారు.జన్మభూమి–మన ఊరు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో బహిరంగ మల విసర్జన వలన వచ్చే అనర్థాలను విద్యార్థులు వివరించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నిగ్రామాలలో ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంవల్ల భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజం అందించవచ్చునని ఆయన అన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి



ఆచంటలో జరిగిన జన్మభూమిలో మాట్లాడుతున్న సర్పంచ్ తిరుపతమ్మ

ఆచంట: పంచాయతీని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఆచంట, కందరవల్లి, శేషమ్మ చెరువు గ్రామాల సర్పంచ్‌లు అన్నారు. గురువారం ఆ గ్రామాల్లో జన్మభూమి–మన ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయవద్దని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, మురుగు నీటి సరఫరాకు ఆటంకాలు కలిగించ వద్దని కోరారు. వివిధ శాఖల అధికారులు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మండల ప్రత్యేక అధికారి పీవీ కొండయ్య, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు, తహసీల్దారు కె.రాజేంద్ర ప్రసాదరావు, ఈఓపీఆర్డీ మాధవ రావు, ఐకేపీ ఏపీఎం జ్యోతి రాణి, ఎ.వేమవరం పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పోడూరు: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వద్దిపర్రు సర్పంచ్ గెద్దాడ భవానిప్రసాద్ అన్నారు. వద్దిపర్రు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ గెద్దాడ భవాని ప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పలువురు లబ్ధిదారులకు సంక్రాంతి కానుక సరుకులు, వడ్డీలేని రుణాలు, స్కాలర్ షిప్‌లు, రేషన్ కార్డులు అందజేశారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పశు వైద్య శిబిరం, వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీటీసీ శీలం శ్రీనివాస్, ఈఓపీఆర్డీ డి.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మైలే రాజేష్‌కుమార్, ఉప సర్పంచ్ కడిమి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి పి.శేఖర్‌బాబు, వీఆర్వో శ్రీనివాసరావు, ఏఈఓ డి.శేషప్రసాద్ పాల్గొన్నారు.

వెండితెర



ఆచంట		
కల్యాణచక్రవర్తి	:	2 కంట్రీస్
వల్లూరు		
విజయకృష్ణ	:	హలో
పాలకొల్లు		
గీతా అన్నపూర్ణ	:	హలో
మారుతి	:	ఎంసిఏ
అడబాల స్క్రీన్ 1	:	ఎంసీఏ
అడబాల స్క్రీన్ 2	:	హలో
శ్రీనివాస డీలక్స్	:	ఆక్సిజన్
శ్రీనివాస మినీ	:	రాజుగారి గది 2
శ్రీనివాస డిజిటల్	:	ఇఈ
రంజని	:	సప్తగిరి ఎల్ఎల్‌బీ

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1: m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1: m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



$\Rightarrow 3x+2 = 20 \Rightarrow x = 6$

$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

$\Rightarrow 3y–5 = –8 \Rightarrow 3y = –8+5 \Rightarrow y = –1.$

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y)
since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$

$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$

$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$

∴Other end point of daimeter is (–2, –5)



'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్పీహెచ్ఎస్.

డీఎస్సీ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజై 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజై 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజై 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) ఎనిమేలియా

14. ఫంజై రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగరేకేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం 2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం 3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్సన్, మేయర్ 2) ఫ్లోరీ, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్పీజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్ c) ఎల్లాప్రగడ సుబ్బారావు d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్ iii) పోలియో వ్యాక్సిన్ iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
1) నెహేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రోనాల్డ్ రాస్ b) వాట్సన్, క్రిక్ c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968 iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్ b) చార్లెస్ లయెల్ c) మాల్థస్ d) రుడాల్ఫ్ విర్కోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్ iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి 2) టి.ఎస్. వెంకట్రామన్ 3) బీర్బల్ సహానీ 4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్కోవ్ 2) థియొడర్ ష్వాన్ 3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజై

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా 2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్ 2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్ 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. 'ముసెల్లీ' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫోర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదార్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండటం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.

అంకెలు కలిపేయండి రంగులు వేయండి





మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది కదూ? అయినా ఇది నిజం.

సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.




ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఫుట్‌బాల్ పోటీలకు కలెక్టర్‌కు ఆహ్వానం



కలెక్టర్ కాటంనేని భాస్కర్‌ను ఆహ్వానిస్తున్న కోటగిరి శ్రీధర్

ఏలూరు (మెట్రో) : ఫుట్‌బాల్ లీగ్ ఆఫ్ వెస్ట్‌గోదావరి ఫైనల్ పోటీకి హాజరుకావాలని ఫ్లో చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ కోటగిరి శ్రీధర్, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌ను ఆహ్వానించారు. ఈనెల 6న స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మధ్యాహ్నం 2.30 గంటలకు ఫుట్‌బాల్ ఫైనల్ పోటీ జరగనుందని వివరించారు. ఈ మ్యాచ్‌లో ఏలూరు, నరసాపురం జట్లు తలపడనున్నాయని చెప్పారు. శ్రీధర్‌తోపాటు కలెక్టర్‌ను కలిసిన వారిలో వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నేతలు మున్నుల జాన్‌గుర్నాథ్, ఇతర నాయకులు ఉన్నారు.

7న హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

ఏలూరు రూరల్ : ఈనెల 10న తెనాలిలో రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ మహిళలు, పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలు జరగనున్నాయని జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి టి.కొండలరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ఈ నెల 7న ఏలూరులోని సురేష్‌చంద్రబహుగుణ పోలీస్ స్కూల్ ఆవరణలో ఎంపిక చేయనున్నట్టు వివరించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఎంపిక పోటీలకు ముందు క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని అసోసియేషన్ అధ్యక్షుడు పీఆర్‌ఎం లెనిన్ తెలిపారు. మరింత సమాచారంకోసం 9440316045 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

11 నుంచి రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ పొత్తూరి బుచ్చిరాజు

యలమంచిలి : సంక్రాంతి సందర్భంగా ఈనెల 11, 12, 13, 14 తేదీలలో కలగంపూడిలో రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ పొత్తూరి బుచ్చిరాజు తెలిపారు. గురువారం విలేకరులకు పోటీల వివరాలు వెల్లడించారు. కలగంపూడి యూత్ కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంఈఓ ముదునూరి సత్యనారాయణరాజు మెమోరియల్ పేరిట ఈ ఇన్విటేషన్ టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు. రోజూ సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్‌లైట్ల వెలుగులో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. విజేతలకు రూ.2 లక్షల బహుమతి, షీల్డ్స్ ఇస్తామని వివరించారు.

నృత్యమై.. నిఖిలమై..



హేమ సుందర్ శివ తాండవం

ఏలూరు(ఆర్ఆర్‌పేట) :

హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో శాస్త్రీయ నాట్య గురువులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అబ్బురపరిచాయి. నిత్యమై.. నిఖిలమై అన్నట్టు మైమరిపింపించాయి. దేశ విదేశాల్లో ప్రదర్శనలిచ్చిన కళాకారుల అందెల రవళి నగర ప్రజలకు వీనుల విందు చేసింది. భారత కళా ప్రపూర్ణ కోరాడ నరసింహారావు పదో వర్ధంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటలకు కోరాడ శిష్యులు నాగమణి బుద్ధదేవ్ మోహినీ భస్మాసుర కూచిపూడి యక్షగాన ప్రదర్శన ఇచ్చారు. ఇది ఆద్యంతం ఆకట్టుకుంది. అనంతరం ముంబైకు చెందిన రాధా మోహన్ తరంగ నృత్యం, నగరానికి చెందిన డి.హేమ సుందర్ శివతాండవం, పాల్వంచకు చెందిన భవ్య శ్రీరామదాసు కీర్తనలకు చేసిన శాస్త్రీయ నృత్యాలు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా అళగిరి బుద్ధదేవ్, నాగమణి బుద్ధదేవ్ దంపతుల తోపాటు డాక్టర్ శాంతి మోహన్‌ను సత్కరించారు. 5న సాయంత్రం 6.15 గంటలకు కెనడా నుంచి వస్తున్న ప్రవాసాంధ్రులు వేదాంతం వేంకట చలపతి, గోమతి బూరాడ బృదం మాలిని అనే కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారని నిర్వాహకులు తెలిపారు. హిందూ యువజన సంఘం ట్రస్ట్‌బోర్డ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణు గోపాల్ లునాని, కేవీ సత్య నారాయణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



భస్మాసుర నటనా కౌసలం



మోహినీ భస్మాసుర కూచిపూడి యక్షగాన ప్రదర్శనలో కళాకారిణి నాట్య విన్యాసం

అంధులకు బ్రెయిలీ లిపి వరం

కలెక్టర్ కాటంనేని భాస్కర్

ఏలూరు (వన్‌టౌన్):

ప్రత్యేక బ్రెయిలీ లిపిని కనిపెట్టి ఎందరో అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయి బ్రెయిలీ దేవుడని కలెక్టర్ కాటంనేని భాస్కర్ అన్నారు. గురువారం ఏలూరు కలెక్టరేట్‌లో విభిన్న ప్రతిభావంతుల శాఖ కార్యాలయంలో లూయి బ్రెయిలీ 209వ జయంత్యుత్సవం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రెయిలీ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా దృష్టిలోపం కలవారు కొందరు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కొందరు అంధులను ఆయన సత్కరించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు వి.ప్రసాదరావు, విజువల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రరావు, వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ కాటంనేని భాస్కర్, అంధులను సన్మానిస్తున్న కలెక్టర్

‘వీర’నారి నీడలో..



- ఏలూరు ప్రభుత్వాస్పత్రి
- ఆమెకు ‘ఆమే’తోడు...
- లేడీ సెక్యూరిటీ గార్డ్స్ విధులు
- వినూత్న విధానం అమలు

బాలింతల వార్డులో విధులు నిర్వర్తిస్తూ..

ఏలూరు టౌన్ : మనది మాతృస్వామిక దేశం. మహిళను గౌరవించడం మన సంప్రదాయం. ఆమె మన రక్ష.. ఆమె మనకు ఆలంబన. ఇది అక్షర సత్యం. ఇది తెలుసుకునేనేమో ప్రధాని నరేంద్ర మోదీ దేశ రక్షణను ఓ మహిళకు అప్పగించారు. ఆయనను మార్గదర్శకంగా భావించారో ఏమో.. ఏలూరు ప్రభుత్వాస్పత్రి అధికారులు.. మహిళలు, బాలింతల ప్రత్యేక విభాగానికి లేడీ సెక్యూరిటీ గార్డులను నియమించి వినూత్న విధానానికి తెరలేపారు. రోగుల రక్షణ, పరిశీలన, తనిఖీ బాధ్యతలను మహిళలకే అప్పగించారు. ఈ విధానం మంచి ఫలితాలనిస్తోందని అధికారులు చెబుతున్నారు. వీరి సేవల పట్ల రోగులు, వారి బంధువులూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆస్పత్రిలో మొత్తం సుమారు 28 మంది మహిళా సెక్యూరిటీ గార్డులు నియమితులయ్యారు. వీరికి నెలకు రూ.6వేలు వేతనం చెల్లిస్తున్నారు. షిఫ్టుల వారీగా వీరు విధులు నిర్వర్తిస్తున్నారు.



సంతృప్తికరంగా ఉంది

ప్రభుత్వాస్పత్రిలో సెక్యూరిటీ విభాగంలో పనిచేయటం సంతృప్తికరంగా ఉంది. జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తున్నాం.

– ఎస్.శైలజ, సెక్యూరిటీ వింగ్

ప్రజా సంకల్ప యాత్ర

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

నవ వసంతం



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..



'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం